Place your advertisements on website

https://rajadhanivartalu.com
call us at whatsapp

94406 62699

# రాజధాని వార్తలు

# RAJADHANI VARTALU

ఏపి రాజధాని అమరావతి రైతులు ఇప్పటికీ ప్రభుత్వం నుండి తమ వార్షిక కౌలు చెల్లింపుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వారి వార్షిక కౌలు వీలైనంత త్వరగా చెల్లిస్తుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వం మరింత ఆలస్యం చేస్తే అవి సరైన పద్ధతి కానే కాదు- పి.హుస్సేన్ ఖాన్, ఎం.ఎస్.సి. ఎడిటర్, రాజధాని వార్తలు

rajadhanivartalu@gmail.com
94406 62699

అమరావతి సంపుటి (Vol) : 7 సంచిక (Issue): 241 పేజీలు (Pages): 8 వెల: రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దినపత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily)

మంగళవారం, 5 - 5 - 2026

94406 62699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com NI No.: APTEL/2019/77985 Postal regd: GTR/114/2025-27 స్థాపితం: 2015

## తమిళనాడు సీఎం స్టాలిన్ ఓటమి



**చెన్నై:** తమిళనాట జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి, డీఎమ్‌కే అధినేత స్టాలిన్ ఓటమిని చవిచూశారు. కొళత్తూర్ నియోజకవర్గం నుంచి బరిలోకి దిగిన స్టాలిన్.. టీవీకే పార్టీ నేత వీఎస్ బాబు చేతిలో ఓటమి చెందారు. 9 వేల ఓట్ల తేడాతో పరాజయం పాలయ్యారు. వీఎస్ బాబుకు 82 వేల పైచిలుకు ఓట్లు రాగా, స్టాలిన్‌కు దాదాపు 73 వేల ఓట్లు పోలయ్యాయి. అన్నాడీఎమ్‌కేకు చెందిన సంతానకృష్ణన్ 14 వేల ఓట్లతో మూడవ స్థానానికి పరిమి తమయ్యారు. 1996 తరువాత డీఎమ్‌కే అధినేతకు ఓటమి ఎదురు కావడం ఇదే తొలిసారి.

## మరో మూడేళ్లు విద్యార్థులకు రాగిజావా పంపిణీ.. మంత్రి లోకేశ్ సమక్షంలో ఎంవోయూ

**అమరావతి, (రాజధాని వార్తలు):** ఏపీ ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం కింద రాగిజావ పంపిణీ కార్యక్రమాన్ని మరో మూడేళ్ల పాటు పొడిగించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ సమక్షంలో శ్రీ సత్యసాయి సేవా ట్రస్ట్‌తో విద్యాశాఖ ఎంవోయూ కుదుర్చుకుంది. 2026-29 కాలానికి ఈ కార్యక్రమం కొనసాగనుంది. ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో ఒకటో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు అన్ని తరగతుల విద్యార్థులకు సన్నబియ్యంతో పాటు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా కూటమి ప్రభుత్వం అందిస్తోంది. మెనూలో మార్పులు చేసి ఎక్కువ మంది విద్యార్థులకు రుచికరమైన, శుచిగా భోజనం అందించేందుకు మంత్రి నారా లోకేశ్ ప్రత్యేక పర్యవేక్షణ వహిస్తున్నారు. శ్రీ సత్య సాయి సేవా ట్రస్ట్ సహకారంతో రాగిజావ పంపిణీ కార్యక్రమం



మార్చి 2023లో ప్రారంభమైంది. ఈ ఏడాది ఏప్రిల్‌తో కాలపరిమితి ముగిసింది. విద్యార్థులకు అద నపు పోషకాహారం అందించే ఉద్దేశంతో మరో మూడేళ్లు కొనసాగించాలని విద్యాశాఖ ఎంవోయూ కుదుర్చుకుంది.

## షేక్ రాజా సాహెబ్ ఆసుపత్రిలో ప్రధానమంత్రి టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం




**విజయవాడ, (రాజధాని వార్తలు):** విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని కొత్తపేట షేక్ రాజా సాహెబ్ మినీ జనరల్ ఆసుపత్రిలో సోమవారం ప్రధాన మంత్రి టీబి ముక్తి భారత్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా స్థానిక షేక్ రాజా సాహెబ్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు ఘంటసాల తిలక్ అనే వ్యక్తి టీబీ మందులు వాడుతున్న పేషంట్లకు పౌష్టికాహారం అందజేయడం జరిగినది. టీబీ మందులు వాడుతున్న సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, ఆహారపు అలవాట్లు గురించి వివరించారు. మరియు పౌష్టికాహారం తీసుకోవడం వలన ఎటువంటి ఆరోగ్య సమస్యలు లేకుండా ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ సారమ్మ, జిల్లా టీబీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాజేష్, పి పి ఎమ్ లీలా కుమార్, కొత్తపేట టీబీ యూనిట్ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్లోబల్ బ్రాండ్లుగా స్థానిక ఉత్పత్తులు

### - పారిశ్రామిక క్లస్టర్లకు లాజిస్టిక్స్ కనెక్టివిటీ - రవాణా వ్యయం తగ్గించటమే కీలకమైన అంశం - ఇండస్ట్రీ- ఇన్ఫ్రా- టూరిజం అంశాలపై ప్రత్యేక దృష్టి - ఏపీలో ప్రాడెక్టు పర్ఫెక్షన్ క్లస్టర్లపై సీఎం చంద్రబాబు నాయుడు సమీక్ష







**అమరావతి, (రాజధాని వార్తలు):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తయారయ్యే ఉత్పత్తులు గ్లోబల్ బ్రాండ్లుగా ఎదిగేలా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. రాష్ట్రంలోని పారిశ్రామిక క్లస్టర్లకు రోడ్డు, రైల్, పోర్టు కనెక్టివిటీ ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏపీ సచివాలయంలోని ఆర్టీజీఎస్ కేంద్రంలో సోమవారం ప్రాడెక్టు పర్ఫెక్షన్ క్లస్టర్లపై సీఎం సమీక్ష నిర్వహించారు. సమీక్షలో భాగంగా విశాఖ ఎకనామిక్ రీజియన్, అమరావతి ఎకనామిక్ రీజియన్, తిరుపతి ఎకనామిక్ రీజియన్ ప్రాంతాల్లో అభివృద్ధి చేయనున్న పారిశ్రామిక క్లస్టర్లపై చర్చించారు. కేంద్ర ప్రభుత్వ కార్యక్రమం భారత్ ఔద్యోగిక్ వికాస్ యోజన పథకం (భవ్య పథకం) కింద చేపట్టనున్న పారిశ్రామిక పార్కులు, కెమికల్ పార్కుల అభివృద్ధిపై సీఎం చర్చించారు. 2026-27లో ఏర్పాటు కానున్న రేర్ ఎర్త్ మినరల్ పార్క్ ఈస్ట్ కోస్ట్ ఇండస్ట్రియల్ కారిడార్, కంటైనర్ మాన్యుఫాక్చరింగ్ క్లస్టర్ సహా 175 ఎంఎస్ఎంఈ పార్కులను క్లస్టర్ల వారీగా అభివృద్ధి చేసే అంశంపై సమీక్షలో చర్చించారు. పారిశ్రామిక పార్కుల్లో ప్రాడెక్టు పర్ఫెక్షన్‌తో పాటు లాజిస్టిక్స్‌ను కూడా అనుసంధానం చేయాలని సీఎం సూచించారు. నీరు, విద్యుత్, కోల్డ్ చైన్, వేర్ హౌసింగ్‌లాంటి మౌలిక సదుపాయాలు ఈ లాజిస్టిక్స్ పార్కులకు అనుసంధానమయ్యేలా చూడాలన్నారు. ప్రత్యేకించి రవాణా వ్యయం తగ్గితే ప్రయోజనం కలుగుతుందని స్పష్టం చేశారు. పారిశ్రామిక క్లస్టర్లకు రైల్, రోడ్, పోర్టు కనెక్టివిటీ జరిగేలా లాజిస్టిక్స్ ఇంటిగ్రేషన్ మ్యాపింగ్ జరగాలని సూచనలు చేశారు. ప్రతీ పారిశ్రామిక క్లస్టర్ వద్దా ఇండస్ట్రియల్ టౌన్‌షిప్‌ల అభివృద్ధికి చర్యలు చేపట్టాలన్నారు.

వన్ ఫ్యామిలీ వన్ ఎంటర్ ప్రెన్యూర్ కార్యక్రమం ద్వారా ఏపీ ఎంఎస్ఎంఈల స్థాపనలో అగ్రస్థానంలో ఉండాలని సీఎం దిశానిర్దేశం చేశారు. ప్రస్తుత పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా స్కిల్ డెవలప్మెంట్ జరగాలన్నారు. నైపుణ్యాభివృద్ధి కోసం యూనివర్సిటీల్లోనూ కోర్సులను హైబ్రీడ్ విధానంలో అందించే ఆలోచన చేయాలన్నారు. సమీక్షకు పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, సీఎస్ సాయి ప్రసాద్, పరిశ్రమలు, పెట్టుబ డులు మౌలిక సదుపాయాలు, అటవీ, ఫుడ్ ప్రాసెసింగ్, ఆర్టీజీఎస్ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## నీటి సరఫరాకు జిల్లాకు రూ.1 కోటి

### - సులభతరంగా వాహన రిజిస్ట్రేషన్లు - అదనపు వాహన రిజిస్ట్రేషన్ అథారిటీగా వాహన డీలర్లు - ప్రభుత్వ సేవల్లో ఏఐ వినియోగంపై సలహా మండలి - వివిధ శాఖలపై ఆర్టీజీఎస్ నుంచి సీఎం చంద్రబాబు సమీక్ష



**అమరావతి, (రాజధాని వార్తలు):** రాష్ట్రంలో ఎక్కడా మంచినీటి సరఫరా సమస్య రాకుండా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. నీటి సరఫరా కోసం జిల్లా కలెక్టర్లకు రూ.1 కోటి చొప్పున నిధులు విడుదల చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని సీఎం ఆదేశించారు. కొరత ఉన్న చోట ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలన్నారు. బోర్లు కూడా మరమ్మతులు చేయాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో వాహనాల రిజిస్ట్రేషన్ ప్రక్రియను మరింత సులభతరం చేసేలా వాహన డీలర్లను అదనపు రిజిస్ట్రేషన్ అథారిటీగా గుర్తించేందుకు సీఎం ఆమోదాన్ని తెలియచేశారు. వాహన రిజిస్ట్రేషన్ ప్రక్రియ 24 గంటల్లో పూర్తి అయ్యేలా చూడాలని సీఎం సూచించారు. రాష్ట్ర సచివాలయంలోని ఆర్టీజీఎస్ కేంద్రం నుంచి వివిధ శాఖల పనితీరుపై సీఎం సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వం అందించే పౌరసేవల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగం మరింత పెంచేందుకు, సమర్ధంగా వినియోగించేందుకు వీలుగా నిపుణులతో కూడిన సలహా మండలి ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. రాష్ట్రంలో డ్రోన్ల వినియోగం పెంచేలా ఓ వర్క్‌షాప్ నిర్వహించాలని సీఎం సూచనలు చేశారు. మైనింగ్ కార్యకలాపాలను సమర్ధంగా నిర్వహించేందుకు మధ్యప్రదేశ్ డ్రోన్ వ్యవస్థను వినియోగిస్తున్న తీరును అధ్యయనం చేసి ఏపీలోనూ అమలు చేసేలా చూడాలన్నారు. అవేర్ సాంకేతికతను వినియోగించుకుని వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. తీవ్ర ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్న ప్రాంతాల్లో వడదెబ్బకు గురి కాకుండా ప్రజలకు ఉపశమనం కలిగేలా మంచినీరు, మజ్జిగ, ఓఆర్ఎస్‌ను పంపిణీ చేసేలా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. స్వచ్ఛంధ సంస్థల సహకారాన్ని కూడా తీసుకోవాలని స్పష్టం చేశారు.

**అత్యవసర సేవలు మినహా అన్నీ ఆన్ లైన్లోనే**

ప్రభుత్వ శాఖలు ప్రజలకు అందించే వివిధ పౌర సేవలు మెరుగ్గా అందించేందుకు ఎప్పటికప్పుడు వినూత్న ఆలోచనలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ సేవల్లో మెరుగైన ప్రజాభిప్రాయం కోసం పబ్లిక్ కనెక్ట్ అనేది కీలకమని సీఎం స్పష్టం చేశారు. ప్రజల్లో విశ్వాసాన్ని, క్రెడిబిలిటీని పెంచేలా ప్రభుత్వ శాఖలు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. ప్రతీ ప్రభుత్వ శాఖ నిర్దేశిత ప్రమాణాలకు తగినట్టుగా పనిచేయాల్సిందేనని ముఖ్యమంత్రి సూచించారు. పంటలకు ధర విషయంలోనూ రైతులకు ఇబ్బందులు లేకుండా ఎప్పటికప్పుడు మార్కెట్ ను విశ్లేషించి తగిన చర్యలు చేపట్టాల్సిందిగా ఆర్టీజీఎస్ అధికారులను సీఎం ఆదేశించారు. ప్రభుత్వ కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలు తీరును పర్యవేక్షించేలా సీనియర్ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. కార్యదర్శుల స్థాయి అధికారులు నెలలో 3 రోజుల పాటు, హెచ్ ఓడీలు 6 రోజుల పాటు, జిల్లా కలెక్టర్లు 8 రోజుల పాటు 7 క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజలతో మమేకం కావాలని నిర్దేశించారు. ప్రజాభిప్రాయ సేకరణ కోసం కాల్ సెంటర్ ద్వారా వివరాలను సేకరించాలని సీఎం సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా ఉత్తమ విధానాలు అనుసరించాలన్నారు. అధికారులు ఏ అంశంలో ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నారో అక్కడ మంచి ఫలితాలు వస్తున్నాయని.. మిగిలిన చోట్ల కూడా ఇదే చొరవ చూపాలన్నారు. అత్యవసర సేవలు మినహా ప్రభుత్వ శాఖలు అందించే మిగతా అన్ని సేవల్ని ఆన్ లైన్ లో అందించాలని స్పష్టం చేశారు. చేపల వేట నిషేధం ముగిసిన తర్వాత అవేర్ ద్వారా వచ్చే డేటా ఆధారంగా చేపలు సమృద్ధిగా లభించే ప్రాంతాలను మత్స్యకారులకు అందజేయాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. ఈ సమీక్షకు సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, సీఎస్ జి. సాయి ప్రసాద్, వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## హజ్‌కు బయలుదేరిన 185 మంది ఏపీ యాత్రికులు

### - హైదరాబాద్ హజ్ క్యాంపు వద్ద వీడ్కోలు పలికిన మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్, మైనారిటీ వ్యవహారాల సలహాదారుడు ఎంఏ షరీఫ్ - ఆధునిక వసతులు కల్పించిన ప్రభుత్వానికి హాజీల కృతజ్ఞతలు





**అమరావతి, (రాజధాని వార్తలు):** హైదరాబాద్ ఎంబార్కేషన్ కేంద్రం శంషాబాద్ విమానాశ్రయం నుండి 185 మంది ఆంధ్ర ప్రదేశ్‌కు చెందిన యాత్రికులు హజ్ యాత్రకు సోమవారం బయలుదేరి వెళ్లారు. విడిది కేంద్రం నుంచి శంషాబాద్ విమానాశ్రయానికి బయలుదేరిన హాజీల తరలింపు వాహనాలను మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్, మైనారిటీ వ్యవహారాల ప్రభుత్వ సలహాదారుడు యమ్ఏ షరీఫ్, మైనారిటీ శాఖ కార్యదర్శి సిహెచ్ శ్రీధర్, హజ్ కమిటీ చైర్మన్ హసన్ భాష, సభ్యులు, సీఈఓ గౌస్ పీర్ తదితరులు జెండా ఊపి ప్రారంభించారు. సోమవారం తెల్లవారుజామున 5 గంటలకు మొదటి విమానం, ఆ తర్వాత రెండు విమానాల్లో మొత్తం 185 మంది యాత్రికులు హజ్‌కు బయలుదేరి వెళ్లినట్లు మైనారిటీ, న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. శంషాబాద్ విమానాశ్రయం సమీపంలో ఏర్పాటు చేసిన వసతి విడిది కేంద్రంలో ఆధునిక సౌకర్యాలతో ఆంధ్రప్రదేశ్ కు చెందిన యాత్రికులకు కూటమి ప్రభుత్వం నేతృత్వంలో మైనారిటీ మంత్రిత్వ శాఖ పర్యవేక్షణలో భారీగా ఏర్పాట్లు జరిగాయి. ఏపీ నుంచి 1202మంది యాత్రికులు హజ్‌కు వెళ్లేందుకు హైదరాబాద్ ఎంబార్కేషన్ కేంద్రం ఎంపిక చేసుకోవడం జరిగిందని మంత్రి ఫరూక్ తెలిపారు. వీరందరూ ఈనెల 21వ తేదీ వరకు దశలు వారిగా శంషాబాద్ విమానాశ్రయం నుంచి బయలుదేరి వెళ్లడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రాష్ట్ర హజ్ యాత్రికులకు ఇతర రాష్ట్రాలలోని ఎంబార్కేషన్ కేంద్రాల వద్ద ప్రత్యేకంగా విడిది వసతి సౌకర్యాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విడిది, భోజన, ప్రార్థన వసతులతో పాటు వైద్య శిబిరాలు, కరెన్సీ మార్పిడి, వీసా పత్రాల పరిశీలన, బోర్డింగ్ పాసుల జారీ తదితర అంశాలపై ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం ద్వారా వారికి ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండి విశదీకరించే ఏర్పాట్లు, సహాయ సహకారాల కోసం అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు.గత నెల 18, 19వ తేదీలలో విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రం గన్నవరం విమానాశ్రయం నుంచి పవిత్ర హజ్ యాత్రకు 333 మంది యాత్రికులు వెళ్లిన విషయం తెలిసిందే. హైదరాబాద్ ఏంబార్కేషన్ కేంద్రం సమీపంలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన వసతి విడిది సౌకర్యాలు, పర్యవేక్షణ ఏర్పాట్లు పకడ్బందీగా, ఘనంగా జరిగాయని హజ్ యాత్రకు వెళ్తున్న హాజీలు సంతోషం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు కలెక్టర్ అభినందనలు





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 2025-2026 విద్యాసంవత్సరానికి గాను వసతి గృహాలలో ఉత్తమ ఫలితాలు సాధించి అత్యధిక మార్కులు పొందిన విద్యార్థిని, విద్యార్థులను జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల అభినందిస్తూ శనివారం తన క్యాంపు కార్యాలయంలో ప్రశంసా పత్రాలను అందజేశారు. అత్యధిక మార్కులు సాధించిన కావలి, ఉదయగిరి, పొదలకూరు పరిధిలోని విద్యార్థులైన ఏ. సంతోష్ (584), వి.వి. సూర్య ప్రణీత్ (574), సి హెచ్. వినీత (574), పి. ప్రవీణ్ కుమార్ (574), ఆకుల సంతోష్ (562), జే. నిరంజన్ (561), యం. సాయి శశాంక్ రెడ్డి (561), ట్. కార్తీక్ (558)లకు కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందజేయగా, విద్యార్థులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా మాట్లాడుతూ.. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు, వారిని ప్రోత్సహించిన వసతి గృహ సంక్షేమ అధికారులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో మరింత మెరుగైన ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఉపసంచాలకులు శోభారాణి, తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయంలో స్పోకెన్ ఇంగ్లీష్ బోధనపై అవగాహన : లైబ్రరీ అధికారిణి నిరూప



**విడవలూరు, (రాజధాని వార్తలు):** విడవలూరు శాఖ గ్రంథాలయం నందు జరుగుతున్న విజ్ఞాన శిబిరల్లో భాగంగా విడవలూరు నందు వేసవి విజ్ఞాన శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ విజ్ఞాన శిబిరానికి విద్యార్థిని విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్పోకెన్ ఇంగ్లీష్ పుస్తక పఠన ప్రాముఖ్యత లైబ్రరీ యొక్క ప్రాముఖ్యత వంటి పలు కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. శాఖ గ్రంథాలయం విడవలూరులో జరుగుతున్నటువంటి వేసవి విజ్ఞాన శిబిరానికి తమ పిల్లలను సకాలానికి పంపించి వారి ఉన్నత భవిష్యత్తుకు బాటలు వేయాలని లైబ్రేరియన్ నిరూప కోరారు.

# గాంధీ గిరిజన కాలనీలో నూతన సచివాలయ భవనాన్ని ప్రారంభించిన మంత్రి





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు నగరంలోని 53వ డివిజన్ అభివృద్ధిపై రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ ప్రత్యేక దృష్టి సారించారు. అందులో భాగంగా గాంధీ గిరిజన కాలనీలో గత ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసిన సచివాలయ భవనాన్ని 20 లక్షల వ్యయంతో పూర్తి చేసి శనివారం ప్రారంభించారు. డివిజన్ వ్యాప్తంగా మొత్తం 151.71 లక్షలతో చేపట్టిన 10 అభివృద్ధి పనులకు ఆయన శ్రీకారం చుట్టారు. ఇప్పటికే 90.41 లక్షలతో 7 పనులు విజయవంతంగా పూర్తి కాగా, ప్రస్తుతం నిర్మాణ దశలో ఉన్న మరో 60.38 లక్షల విలువైన 3 పనులను కూడా రాబోయే రెండు నెలల్లో పూర్తి చేస్తామని మంత్రి స్పష్టం చేశారు.

ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి ప్రజలకు మెరుగైన వసతులు కల్పిస్తామని, అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టుల న్నింటినీ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ నందన్, మేయర్ దేవరకొండ సుజాత అశోక్, రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, మాజీ జెడ్పిటీసీ విజేతా రెడ్డి, స్థానిక టిడిపి ముఖ్య నేతలు నాయకులు పాల్గొన్నారు.

# ఎస్ఎస్‌సి పరీక్ష ఫలితాలలో టాపర్స్‌కి సత్కారం



**కోట, (రాజధాని వార్తలు):** మండలంలోని నెల్లూరుపల్లి కొత్తపాళ్లెంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లితండ్రుల సమక్షంలో విద్యార్థులకు సత్కారం నాడు పరీక్షా సమ యంలో విద్యార్థులకు ఎగ్జామ్ కిట్ అందించిన అన్ బిన్ సువడుగల్ సంస్థ నేడు పరీక్ష ఫలితాలులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సన్మానం ఎస్ఎస్‌సి పరీక్ష ఫలితాలులో కోట మండలం టాపర్‌గా నిలిచిన కొత్తపాలెం హైస్కూల్ విద్యార్థిని పి.నాగ శిరీషను, అలాగే పాఠశాల ద్వితీయ, తృతీయ స్థానంలో నిలిచిన విద్యార్థులను అన్ బిన్ సువడుగల్ సంస్థ ఆధ్వర్యంలో ఆ సంస్థ డైరెక్టర్ భూపతి మోహన్ సాయి, కొత్తపాలెం హైస్కూల్ హెడ్ మాస్టర్, ఉపాధ్యాయులతో కలిసి సత్కరించారు ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు నెల్లూరు మోహన్ రెడ్డి, అన్ బిన్ సువడుగల్ సంస్థ డైరెక్టర్ భూపతి మోహన్ సాయి, రిటైర్డ్ హోమియోపతి కాంపౌండర్ భూపతి పోలయ్య, కొత్తపాలెం హైస్కూల్ హెడ్ మాస్టర్ గిరిధర్, ఉపాధ్యాయులు షేక్ షౌకత్, కోటయ్య, పరమేశ్వరి, మేఘనాథ్, రోశయ్య, విద్యార్థుల తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# హోటల్ పరిశ్రమను ఆదుకోవాలి : అమరావతి కృష్ణారెడ్డి





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** లక్షల మందికి ఉపాధి కల్పిస్తున్న హోటల్ పరిశ్రమను ప్రభుత్వం ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ హోటల్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు, నెల్లూరు జిల్లా హోటల్ అసోసియేషన్ అధ్యక్షుడు అమరావతి కృష్ణారెడ్డి విజ్ఞప్తి చేశారు. నెల్లూరు నగరంలోని అమరావతి హోటల్‌లో శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ సుమారు 50 నుంచి 70 ఏళ్ల నుంచి హోటల్ నడుపుతూ ఎంతోమందికి ఉపాధి కల్పిస్తున్న వారు హోటల్ పరిశ్రమంలో ఉన్నారన్నారు. కరోనా నుంచి హోటల్ పరిశ్రమ చాలా ఇబ్బందులు పడుతుందన్నారు. తాజాగా కేంద్ర ప్రభుత్వం వాణిజ్య వంట గ్యాస్‌ను విపరీతంగా పెంచడంతో హోటల్ పరిశ్రమ ఒక్కసారిగా ఇబ్బందులకు గురవుతుందన్నారు. వాణిజ్యపరంగా ప్రభుత్వానికి ఎన్నో పనులు కడుతున్నామని హోటల్ పరిశ్రమకు సబ్సిడీ ఇచ్చి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రియాజ్ హోటల్ రబ్బాని, రోహిత్, శ్రావణ్ కుమార్, మురళి, భాస్కర్, మురళీకృష్ణ, రత్నం, బాబు, నెల్లూరు జిల్లాకు చెందిన హోటల్ యజమానులు పాల్గొన్నారు.

# పెంచలకోనలో నృసింహునికి విశేష అభిషేకాలు

### - శాస్త్రోక్తంగా చక్రస్నానం నిర్వహించిన అర్చకులు





**రాపూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పెంచలకోనలో శ్రీలక్ష్మీనరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా చివరి రోజు ఉదయం శ్రీవారి చక్రస్నాన ఘట్టాన్ని అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ముందుగా స్వామి, అమ్మ వార్లతోపాటు చక్రతాళ్వార్‌ను పల్లకిలో కొలువుదీర్చారు. మంగళ వాయిద్యాలతో ఊరేగింపుగా శ్రీవారి నందన వనంలోని పుష్పరిణి వద్ద మండపంలోకి వేంచేపు చేశారు. విష్వక్సేనారాధన, పుణ్యహ వచనం, నవకలశ స్నపన తిరుమంజనం నిర్వహించారు. పసుపు, కుంకుమ, చందనం, సుగంధ ద్రవ్యాలతో విశేష అభిషేకాలు జరిపించారు. అనంతరం వేదపండితులు మంత్రోచ్చరణల నడుము పుష్కరిణిలో చక్రతాళ్వార్‌కు స్నానం చేయించారు. ఈ సందర్భంగా పెద్దసంఖ్యలో భక్తులు పవిత్ర పుష్కరిణిలో స్నాన మాచరించి తన్మయత్వం చెందారు. మూడుసార్లు చక్ర స్నానం చేయించారు.

**వైభవంగా వసంతోత్సవం**


స్వామివారి అలంకార మండవంలో ఆదిలక్ష్మి, చెంచులక్ష్మి సమేతంగా పెంచల స్వామివారిని కొలువుదీర్చారు. అనంతరం వేడుకగా వసంతోత్సవం నిర్వహించారు. దేవదేవేరులకు ప్రత్యేక పూజలు చేపట్టి విశేష అభిషేకాలు జరిపించారు. శ్రీవారి ఆలయం వద్ద ఆలయ అధికారులు, అర్చకులు, ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు వసంతాలు చల్లుకుని డప్పులు వాయిస్తూ, చిందులు వేస్తూ, నందనవనంలోని స్వామివారి అభిషేకాలు వేదిక వద్దకు చేరుకున్నారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ డిప్యూటీ కమిషనర్ కోవూరు జనార్దన్ రెడ్డి, ఆలయ ఉత్సవ కమిటీ ఛైర్మన్ చెన్ను తిరుపాల్ రెడ్డి, సభ్యులు పీర్ల సోమయ్య యాదవ్, హాజరత్ నాయుడు, ఆలయ ప్రధాన అర్చకులు పెంచలయ్య స్వామి, రామయ్య స్వామి, టీటీడీ పాంచరాత్ర ఆగమ పండితులు రామానుజాచార్యులు, శశి స్వామి, నాగరాజ స్వామి, వినోద్ స్వామి, మలికార్జున స్వామి, బాలాజీ స్వామి, మోక్షజ్ఞ స్వామి, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.


# కారుణ్య నియామకంలో అటెండర్‌గా విధుల కేటాయింపు



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు నగర పాలక సంస్థ ఆధ్వర్యంలోని ఫతేఖాన్ పేట ఎమ్.సి.హెచ్.ఎస్ మున్సిపల్ పాఠశాలలో క్రాఫ్ట్ టీచర్‌గా విధులు నిర్వహిస్తూ మరణించిన పి. శ్రీనివాసులు కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించే దిశగా కారుణ్య నియామకం ద్వారా ఆయన కుమారుడు పి.వెంకట రమేష్‌కు అటెండర్‌గా విధులను కేటాయిస్తూ కమిషనర్ వై.ఓ నందన్ ఉత్తర్వులు జారీ చేశారు. కార్పొరేషన్ కార్యాలయం కమిషనర్ ఛాంబర్‌లో శనివారం కారుణ్య నియామకం పత్రాలను వెంకట రమేష్ కమిషనర్ నుంచి అందుకున్నారు. విధుల నిర్వహణలో క్రమశిక్షణ ప్రదర్శిస్తూ, బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని కమిషనర్ సూచించారు.

# నెల్లూరు నర్తకి సెంటర్లో సులభ్ కాంప్లెక్స్‌లో దోచుకుంటున్న కాంట్రాక్టర్





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** ప్రతి నిత్యం నర్తకి సెంటర్లో ఎంతో మంది కూలి వాళ్ళు, రోజు వారి పనులకి వచ్చేవారు మరుగుదొడ్లను ఉపయోగించుకుంటే ఇక్కడ కాంట్రాక్టర్ కార్పొరేషన్ నిర్దేశించిన నగదు కంటే అధికంగా వసూళ్లు చేస్తున్నారు. అదేమని అడిగితే ఇష్టారాజ్యంగా మాట్లాడుతున్నారు. నెల్లూరు నగరంలోని సులబ్ కాంప్లెక్స్‌ల పరిస్థితి కూడా అలాగే ఉంది. అధికంగా నగదు వసూలు చేస్తే కంప్లైంట్ చేసి ఎందుకు నెంబర్ ఉండాల్సిన ఈ సులబ్ కాంప్లెక్స్ పై మాత్రం నెంబర్లు ఉండవు. ఇప్పటికైనా నెల్లూరు కార్పొరేషన్ ఉన్నతాధికారుల స్పందించి అధిక నగదు వసూళ్లపై చర్యలు తీసుకోవాలి.

# 72 వేల ఉద్యమి సభ్యత్వాలను దాటిన నెల్లూరు జిల్లా జనసేన సాధకులను అభినందించిన ఎంఎల్‌సి నాగబాబు






హైదరాబాద్ /నెల్లూరు, (రాజధాని వార్తలు): నెల్లూరు జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కిషోర్ గునుకుల, పార్టీ పట్ల ఉన్న తన అంకితభావాన్ని ప్రతిబింబిస్తూ గడిచిన కాలంలో తాను పాల్గొన్న 4000కు పైగా కార్యక్రమాలను సేకరించి పుస్తక రూపంలో ఎమ్మెల్సీ నాగబాబుకు హైదరాబాద్‌లో ఆయన నివాసములో సమర్పించారు. ఈ కార్యక్రమాల ద్వారా ప్రజా సమస్యల పరిష్కా రానికి చేపట్టిన చర్యలు, నిర్వహించిన పోరాటాలు, పార్టీ బలోపే తానికి చేసిన కృషిని వివరంగా అందించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ మాదాపూర్‌లో జరిగిన సమావేశంలో నెల్లూరు జిల్లాలో జనసేన పార్టీ సభ్యత్వాలను రికార్డు స్థాయిలో విస్తరించి 72,000కి పైగా సభ్యత్వాలు నమోదు చేసిన వారిలో 65% పైగా నమోదు సాధకులను, జిల్లా నాయకులను ఎపి టిడ్కో ఛైర్మన్ అజయ కుమార్ ఎంఎల్‌సి నాగబాబుకి ప్రత్యేకంగా వారి రికా ర్డును, వారి కార్యకలాపాల వివరాలను తెలియజేశారు. నాగబాబు మాట్లాడుతూ అజయ్ పర్యవేక్షణలో గత రెండు సంవత్సరాల క్రితం 9 వేలుగా ఉన్న సభ్యత్వాన్ని మొదట 36 వేలకి, అక్కడి నుంచి 72 వేలకి తీసుకెళ్లడం గొప్ప విజయమని కొనియాడారు. నెల్లూరు జిల్లా జనసేన కార్యకర్తలు చూపించిన అంకితభావం, కృషి అభినందనీయం. "సభ్యత్వం పెరగడం అంటే పార్టీపై ప్రజల నమ్మకం పెరగడమే.ఇకపై కమిటీలు, పార్టీ కార్యక్రమాలు మరింత బలోపేతం చేయాలి" అని సూచించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కిషోర్ గునుకుల మాట్లాడుతూ...జనసేన పార్టీపై తమ నిబద్ధతను, పవన్ కళ్యాణ్ నాయకత్వంపై విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.ప్రజల సమస్యల పరిష్కారంలో రోడ్లు, కాల్వలు, భూమి ఆక్రమణలు వంటి అంశాలలో పార్టీ కీలక పాత్ర పోషించిందని



తెలిపారు. అధికారులతో పోరాడుతూ ప్రజలకు న్యాయం చేయ డమే లక్ష్యమని పేర్కొన్నారు. పార్టీ కార్యకర్తలందరూ ఐక్యంగా ముందుకు సాగాలని అన్నారు. జనసేన పార్టీకి, పవన్ కళ్యాణ్‌తో జీవితాంతం విధేయులమై పనిచేస్తాం" అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొణిదల నాగబాబు, జాతీయ మీడియా ప్రతినిధి & ఏపీ టిడ్కో ఛైర్మన్ వేములపాటి అజయ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కిషోర్ గునుకుల, నెల్లూరు జిల్లా ఐటీ వింగ్ కోఆర్డినేటర్ నక్కల శివ కిష్ట, జిల్లా సంయుక్త కార్యదర్శి ప్రశాంత్ గౌడ్, బ్లూ బోర్డ్ సంస్థల యజమాని వేముల శివకృష్ణ, వీల్స్ ఆన్ ఐ ప్రతినిధి చిత్తూరు బాలాజీ, కార్ ట్వంటీ ఫోర్ ట్రావెల్స్ యజమాని కర్రెద్దుల అశోక్ నాయకులు జమీర్, చదలవాడ హరీష్ వారి సతీమణి మృదుల, జీవన్, చంద్రనీల్, మాధవ్,అనిల్ రామారావు,వెంకట సుబ్బయ్య, జానీ, రాజేష్, చిన్న, ఇంద్ర, నయీం, నరేష్, పప్పు సాయి, సురేష్, సురేంద్ర, పవన్, వీర మహిళలు రాధమ్మ, ప్రవళిక, నందిని తదితరులు పాల్గొన్నారు.

# వెంకయ్య స్వామి సేవలో వెంకయ్య నాయుడు, సోమిరెడ్డి





వెంకటాచలం, (రాజధాని వార్తలు): ఆశ్రమ ప్రాంగణం మొత్తాన్ని సందర్శించి అభివృద్ధితో పాటు సంక్షేమ కార్యక్రమాల అమలును తెలుసుకున్న వెంకయ్య నాయుడు విశ్వంభరుడు పేరుతో భగవాన్ శ్రీ వెంకయ్య స్వామి జీవిత చరిత్రపై రామకృష్ణ రాసిన గ్రంథాన్ని వెంకయ్య నాయుడు ఆవిష్కరణ చేసారు. ఆయనతో పాటు మాజీ మంత్రి సర్వేపల్లి ఎమ్మెల్యే, సోమిరెడ్డి, దీపా వెంకట్, ఈఓ బాల సుబ్రహ్మణ్యంలు ఉన్నారు. గ్రంథ రచయిత దంపూరు రామకృష్ణకు ఆత్మీయ సత్కారం చేసిన అతిథులు వెంకయ్య నాయుడు మాట్లా డుతూ అందరూ భాగస్వాములైన చక్కటి ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొనడం ఆనందాన్ని ఇచ్చిందని అన్నారు. వెంకయ్య స్వామి ఆశ్రమ సందర్శన సందర్శంగా నా మనస్సు చాలా నిర్మలంగా ఉందన్నారు. ఈ ఆశ్రమాన్ని సందర్శించి, ఇక్కడ జరుగుతున్న ఆధ్యాత్మిక, విద్య, వైద్య కార్యక్రమాలను స్వయంగా పరిశీలించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఎలాంటి ప్రతిఫలం లేకుండా ఆశ్రమ బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఈఓ బాలసుబ్రహ్మణ్యంకు అభినందనలు తెలిపారు. ఈ మట్టిలో పుట్టి పెరిగిన తనకు వెం కయ్య స్వామిని స్వయంగా చూసే అవకాశం లభించిందని అన్నారు. తన చిన్నతనంలో స్కూలుకెళ్లే సమయంలో శ్రీరామపు రంలో వెంకయ్య స్వామి పర్యటించేవారు అన్నారు. పల్లెటూళ్లో పుట్టి పెరిగిన నాకు ప్రభుత్వ స్కూళ్లలో చదివి జీవితంలో అంచె లంచెలుగా ఎదిగి దేశంలోనే రెండో అత్యున్నత పదవిని అధిరో హించే అవకాశం లభించిందని చెప్పారు. ప్రభుత్వ స్కూళ్లలో వసతులు మెరుగుపడ్డాయి. ప్రతి తల్లిదండ్రులు తమ బిడ్డలను ప్రభుత్వ స్కూళ్లలో చదివించాలి జీవితంలో ప్రతి ఒక్కరూ సేవా భావంతో మెలగాలి. కష్టాల్లో ఉన్న తోటివారికి చేతనైన సాయం చేయాలిని అన్నారు. సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తక్కువ వయ స్సులో ఎక్కువ అనుభవం సంపాదించి ప్రజాసేవలో కొనసాగు తున్నారని అన్నారు. భగవాన్ శ్రీ వెంకయ్య స్వామి జీవిత చరిత గ్రంథాన్ని ఆవిష్కరించే కార్యక్రమంలో పాల్గొనడం నా అదృష్టంగా భావిస్తున్నాను ప్రజల ఆరాధ్య దైవం వెంకయ్య స్వామి ఆశ్రమం నేను ప్రాతినిధ్యం వహిస్తున్న సర్వేపల్లిలో ఉండటం నాకు దక్కిన మహద్భాగ్యం. టీటీడీ జేఈఓగా అపారమైన సేవలు అందించిన విశ్రాంత ఐఏఎస్ అధికారి బాలసుబ్రహ్మణ్యం ఆశ్రమ ఈఓగా అంకితభావంతో పనిచేస్తున్నారు. ఏడాదికి 10 లక్షల మందికి అన్నప్రసాదం అందించడం గొప్ప విషయం. విద్య, వైద్యం పరంగా ఆశ్రమం ఆధ్వర్యంలో ఎనలేని సేవలు అందిస్తున్నారు. వందలాది మంది ఉచితంగా విద్యాభ్యాసం చేస్తున్నారు. పెద్దాయన వెంకయ్య నాయుడు చొరవతో అనేక జాతీయ స్థాయి సంస్థలు మన సర్వేపల్లి నియోజకవర్గంలో కొలువయ్యాయి స్వర్ణభారత్ ట్రస్ట్ ద్వారా పేదలు సేవలు అందించడంలో దీపా వెంకట్ ఎప్పుడూ ముందుంటారు.. వెంకయ్య స్వామి ఆశ్రమ కమిటీ సభ్యురాలిగానూ సేవలు అందిస్తున్నారు. భగవాన్ శ్రీ వెంకయ్య స్వామి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని కోరుకుంటున్నాను. దీపా వెంకట్ మాట్లాడుతూ భగవాన్ శ్రీ వెంకయ్య స్వామి జీవిత చరిత్ర గ్రంథ ఆవిష్కరణలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇది సాక్షాత్తు భగవాన్ శ్రీ వెంకయ్య స్వామి ఇచ్చిన అవకాశంగా భావిస్తున్నాను రాజకీయాలకు అతీతంగా భగవాన్ శ్రీ వెంకయ్య స్వామి ఆశ్రమం అభివృద్ధి చెందుతోంది. ఆశ్రమ కమిటీలో నన్ను కూడా భాగస్వామిని చేసి వెంకయ్య స్వామితో పాటు భక్తులకు సేవ చేసే అవకాశం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఈదూరు రామ్మోహన్ రెడ్డి, దువ్వూరు రాధాకృష్ణా రెడ్డి, సన్నపురెడ్డి సురేష్ రెడ్డి, తుంగా శివప్రభాత్ రెడ్డి, ఆదిశేషా రెడ్డి, కట్టంరెడ్డి రాధాకృష్ణారెడ్డి బొమ్మి సురేంద్ర, కుంకాల దశరథ నాగేంద్ర ప్రసాద్, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కార్యక్రమంలో మంత్రి ఆనం



సంగం, (రాజధాని వార్తలు): సంగం మండలంలోని తరుణవాయి, పడలో మటిపాలెం గ్రామాల్లో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమా లను ప్రారంభించారు. ముందుగా తరుణవాయి గ్రామంలోని హనుమాన్ జంక్షన్ వద్ద ఆంజనేయ స్వామి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి అనంతరం భోజనశాలను ప్రారం భించారు. ఈ సందర్భంగా రూ. 72.90 లక్షల వ్యయంతో ఐటీఐ కాలేజీ సిమెంట్ రోడ్డును ప్రారంభించడంతో పాటు, గ్రామ పంచాయతీ పరిధిలో రూ. 57.75 లక్షలతో నీటిపారుదల కాలువల మరమ్మత్తు పనులు, రూ. 31.60 లక్షలతో ఇంటింటికి రక్షిత తాగునీటి పథకం పంపు షెడ్ పనులకు శ్రీకారం చుట్టారు. తరుణవాయి గ్రామంలోనే మొత్తం రూ. 1.62 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం తన స్వగ్రామమైన పడమటిపాలెంకు విచ్చేసిన మంత్రికి నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆత్మీయ స్వాగతం పలికారు. ఇక్కడ రూ. 1.71 కోట్లతో అభివృద్ధి పనులను ఎమ్మె ల్యేతో కలిసి మంత్రి ప్రారంభించారు. ఇందులో రూ. 20 లక్షల తో సిమెంట్ రోడ్లు, రూ. 31.60 లక్షలతో రక్షిత తాగునీటి పథ కం, రూ. 97.50 లక్షలతో సాగునీటి కాలువల మరమ్మత్తు పనులు ఉన్నాయి. అదనంగా రూ. 27 లక్షలతో విలేజ్ క్లినిక్ అసంపూర్తి పనులకు శంకుస్థాపన చేశారు. అలాగే పడమటి పాలెంలో రూ. 5.47 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారు లకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామాల్లో గతంలో ఎన్నడూ లేనివిధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. కోట్లాది రూపాయలతో మౌలిక వసతులు కల్పిస్తూ సిమెంట్ రోడ్లు, తాగునీటి సౌకర్యం, సాగునీటి కాలువల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. తరుణ వాయి, పడమటిపాలెం గ్రామాల్లో కలిపి రూ. 3.38 కోట్ల అభి వృద్ధి పనులు చేపట్టామని వెల్లడించారు. త్వరలోనే తరుణవాయి ఐటీఐ కళాశాల భవనాలను పూర్తి చేసి తరగతులను ప్రారంభి స్తామని, లగడపాటి కుటుంబ సభ్యుల కోరిక మేరకు ఆ కళాశా లకు లగడపాటి వెంకట రామనాయుడు పేరు పెట్టనున్నట్లు తెలిపారు. ప్రతి గ్రామంలో సాగునీటి పనులను పూర్తి చేసి ప్రతి ఎకరాన్ని సస్యశ్యామలం చేయడమే లక్ష్యమని, సంఘం బ్యారేజ్ పెండింగ్ పనులను కూడా పూర్తి చేస్తున్నామని మంత్రి పేర్కొ న్నారు. గత ప్రభుత్వంలో అభివృద్ధి పనులు ముందుకు సాగలేదని విమర్శిస్తూ, ప్రస్తుత ప్రభుత్వం ప్రతి పనిని వేగంగా పూర్తి చేస్తోందన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా తమ ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలు విజయవంతంగా అమలుచేస్తున్నట్లు చెప్పారు. ఇచ్చిన ప్రతి హామిని అమలు చేశామని చెప్పారు. పెన్షన్స్ పెంచి క్రమం తప్పకుండా అందిస్తున్నామని, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఉచిత సిలిండర్లు, స్త్రీ శక్తీ, అన్నా కాంటీన్ మొదలైన పథకాలను దిగ్విజయంగా అమలు చేసిన ఘనత తమ ప్రభుత్వానికే దక్కిందన్నారు. ఈ గ్రామాలతో తమ కుటుంబానికి ఉన్న అనుబంధం ప్రత్యేకమని, ప్రజలు చూపు తున్న ఆత్మీయతను ఎప్పటికీ మరవలేనని పేర్కొన్నారు. అన్ని రంగాల్లో ఆత్మకూరు నియోజక వర్గాన్ని అగ్రగామిగా నిలపడానికి కృషి చేస్తామని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

# క్యాంపస్ విజయాన్ని సేవగా అంకితం చేసిన ఉషశ్రీ

## - స్వామి సన్నిధిలో అన్నప్రసాద విరాళం... భక్తి-విజయాల కలయిక





కాకినాడ, (రాజధాని వార్తలు): కాకినాడ సాంబమూర్తి నగరంలోని శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వైభవ వెంకటేశ్వర స్వామి దివ్యక్షేత్రం శనివారం భక్తుల రద్దీతో కిటకిటలాడింది. ఆధ్యాత్మిక వాతావరణంలో అన్నప్రసాద పంపిణీ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో జొన్నాడ చిన్నబాబు కుమార్తె జొన్నాడ ఉషశ్రీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఇటీవల క్యాంపస్ సెలక్షన్లలో ఉద్యోగాన్ని సాధించిన ఆనందాన్ని స్వామి వారి సన్నిధిలో పంచుకుంటూ, ఆమె అన్నప్రసాద విరాళం సమ ర్పించడం అందరి ప్రశంసలను అందుకుంది. గీతం యూనివ ర్సిటీలో విద్యనభ్యసించిన ఉషశ్రీ, "నా విజయానికి స్వామివారి ఆశీస్సులే మూలం" అన్న వినయంతో ఈ సేవను అంకితం చేయడం విశేషం. విజయాన్ని సేవగా మలచిన ఆమె తీరుకు భక్తులు, ఆలయ నిర్వాహకులు అభినందనలు తెలి పారు. ఈ సందర్భంగా జొన్నాడ చిన్నబాబు మాట్లా డుతూ, భక్తులకు అన్నప్ర సాదం పంపిణీ చేయడం ద్వారా స్వామివారి కృప మరింత లభి స్తుందని, కోరికలు నెరవేరుతాయనే విశ్వాసం బలపడుతుందని చెప్పారు. ఆలయ ఆధ్యాత్మిక కార్యక్రమాలకు నిరంతరం అం డగా నిలుస్తున్న కర్రి వీర్రెడ్డి చిన్నబాబుకు కృతజ్ఞతలు తెలిపారు.



ఈ సేవా కార్యక్రమానికి సహకరించిన కాకినాడ సిటీ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి, మహాలక్ష్మి దంపతులకు ఉషశ్రీ కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి, వైసీపీ నాయకులు ద్వారంపూడి వీరభద్ర రెడ్డి, సుంకర విద్యాసాగర్, మాజీ చైర్పర్సన్ రాగిరెడ్డి చంద్రకళ, గుర్రాల శ్రీని వాస్, మాజీ కార్పొరేటర్ దుర్గ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఉషశ్రీ సాధించిన విజయం యువతకు స్ఫూర్తిగా నిలుస్తుం దని పలువురు అభిప్రాయపడ్డారు.

# వేళంగి జెడ్పీ హైస్కూల్ విద్యార్థుల ఘన విజయం

## - మండలంలో ప్రథమ, తృతీయ స్థానాలు కైవసం






కరప, (రాజధాని వార్తలు): కాకినాడ రూరల్, కరప మండలం వేళంగి జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులు 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించిన పదో తరగతి ఫలితాల్లో విశేష ప్రతిభ కనబర్చారు. ఈ ఫలితాల్లో టేకుముడి సత్యసాయి 592 మార్కులు సాధించి మండల స్థాయిలో ప్రథమ స్థానాన్ని దక్కిం చుకోగా, శ్రీకాకుళపు జగదీష్ (జగదేవ్) 584 మార్కులతో తృతీయ స్థానాన్ని సాధించారు. చిన్నం అభిలాష్, రాయుడు ప్రవళికలు 573 మార్కులతో పాఠశాల తృతీయ స్థానాన్ని పంచు కోవడం విశేషం. విద్యార్థుల ప్రతిభతో పాఠశాలకు మంచి గుర్తింపు లభించింది. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారులు కె.బుల్లి కృష్ణవేణి, పి.సత్యనారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యా యులు ఆర్.త్రిమూర్తులు, ఉపాధ్యాయ బృందం విద్యార్థుల ఇళ్లకు వెళ్లి అభినందనలు తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఈ సంవత్సరం మొత్తం 116 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా, వారిలో 111 మంది ఉత్తీర్ణులై 94.87 శాతం ఉత్తీర్ణత నమోదు చేసినట్లు తెలిపారు. వీరిలో 500కు పైగా మార్కులు సాధించిన 19 మంది విద్యార్థులు ఉండటం గర్వకారణమన్నారు. విద్యార్థుల ఈ విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయులను అధికారులు ప్రత్యేకంగా అభినందిస్తూ, భవిష్య త్తులో మరింత మెరుగైన ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.

# వీపీఆర్ సేవలు ఎనలేనివి : ప్రముఖ న్యాయవాది స్టాలిన్

విడవలూరు, (రాజధాని వార్తలు): ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిలు చేస్తున్న పలు సేవలు తో బాధితులకు ఎంతో మేలు అని వారి సేవలు ఎనలేనివని ప్రముఖ న్యాయవాది పార్లపల్లి నివాసి స్టాలిన్ అన్నారు. విపిఆర్ నేత్ర వాహన సేవలు ద్వారా తాను పార్లపల్లి గ్రామాల్లోనే తాను కంటి పరీక్షలను చేయించుకొన్నట్లు చెప్పారు. ఉచితంగా పరీక్షలు చేసి కంటి అద్దాలు ఇచ్చి ఎంతో మందికి కంటి చూపులను వేమిరెడ్డి పుణ్యదం పతులు ప్రసాదించడం పట్ల ఆయన కొనియాడారు. ఇదే కాకుండా విపిఆర్ మినరల్ వాటర్ ప్లాంట్ ద్వారా త్రాగునీటిని నిరంతరం సరఫరా చేస్తుండడంతో త్రాగు నీటి కొరత లేదని అన్నారు. ఇలాంటి మహాదాతలు ప్రజాప్రతినిధులుగా ఉండి ప్రభుత్వం ద్వారా కూడా అనేక సంక్షేమ, అభివృద్ధి పనులు చేపట్టడం ఒక వరమని స్టాలిన్ అన్నారు.



# సంపాదకీయం

## అనేక తలాల మమేక సృజన

తల్లావజఝుల పతంజలి శాస్త్రి గారి సజావు వాక్యాల్లోని మెలికలు మెల్లిగా గానీ అందవు. ఙణవస్త్రవ్ఙణ, ఎఙణవ్ఙణ (కథ చెప్పటం, చూపటం) అనే ఈ రెండు కథన ప్రక్రియలనూ ఏకకాలంలో నిర్వహించడమే గాక వారి వాక్యం, ఒక విశ్లేషణా స్వరాన్ని కూడా కాంతిలా తనకు చుట్టుకుని వస్తుంది కాయితం పైకి. సమీక్షా స్వరగర్భితమైన లిఖితశబ్దం వీరి వచనం. కథా వస్తువుకు తగిన భాషా సామగ్రిని నిర్మించుకున్న ఇంజనీయర్ పనితనముంటుంది వీరి సాహిత్యంలో. 'పతంజలి శాస్త్రి కథలు' పుస్తకానికి రాసిన ముందుమాటలో "కొన్ని కథల వెనక రచయిత ధుమధుమలాడే ముఖం కనిపిస్తుంది" అంటారు కె.ఎన్.వై. పతంజలి (చిన్న పతంజలి). పర్యావరణ అపహరణం, నీచ రాజకీయాలు, ఆధునిక మానవుడి నిస్సార మనస్తత్వం, జ్వాల నిద్రపోయి పొగచూరు పట్టిపోయిన మానవ సంబంధాలు... స్థూలంగా వీరి ధర్మాగ్రహ కారణాలు అనుకోవచ్చు. "వ్యంగ్యం నా శరీరంలో గుచ్చుకున్న బాణం, అది తీస్తే నా ప్రాణం పోతుంది" అన్న కీర్క్‌గార్డ్ మాట కూడా గుర్తురాక మానదు పతంజలి గారిని చదువుతుంటే. పదునైన వ్యంగ్యం వీరి వాక్యంలో దాక్కున్న బాణం. వ్యంగ్యం, ఆగ్రహం కాలక్రమేణా నిర్వేదంతో వినపడటం, నిర్వేదం మెల్లిగా తాత్త్వికతతో కూడిన సంయమన వాక్కులోకి చేరటం రచనల సహజ పరిణామక్రమం. ఇది అంచెలంచెలుగా జరుగుతుంది. సాహిత్యసృష్టికై రగిలించిన అగ్నిని నియంత్రించే కళే రచయిత క్రాఫ్ట్ - Tuning the fire. 'రామేశ్వరం కాకులు' కథాసంపుటిలో 'వెన్నెల వంటి వెలుతురు గూడు', 'ఉర్వి' సౌష్టవమైన కథలుగా నిలబడుతూనే, దీర్ఘకవితలనిపించుకోగల రచనలు. 'వెన్నెలవంటి...'లో వస్తువు పురుషుని మనస్సు. రైలు ప్రయాణంలో ఎదురుసీట్లో నిద్రపోతున్న అందమైన స్త్రీతో రొమాంటిక్ ఊహలలో యథేచ్ఛగా విహరించటానికి సంకోచించని అతని మనసు, నూటఎనభై డిగ్రీల పరివర్తనం చెంది అదే స్త్రీలో మాతృదర్శనం చేసుకుందుకు ఒక్క నిమిషమే తీసుకున్న కథ అది. కానీ కథ చివర్లో "పాల సిరల వంటి మెత్తటి వేళ్ళు క్రాపులో చొచ్చుకునిపోయిన హాయి" అని అతన్ని అనుకోనివ్వడంలో కదూ వ్యంగ్యం! స్త్రీని యువతిని చేసేదీ, తల్లిని చేసేదీ ఆమె తాలూకు ఒకే రూపవిశేషం. కానీ, తలకిందులైన ఆ దృష్టే అతని పరివర్తనానికి గుర్తు. ఈ రచయిత చేతిలో స్త్రీ పాత్రలు ఎక్కడా ఆక్షేపణలకు గురికాలేదు, ఒక్క 'గేదె మీద వాలిన పిట్ట' నవలలో 'పూర్ణ' లౌకికం, నేర్పరితనం గలది అనే ధ్వని వినిపించటం తప్ప. మూడో నాలుగో పదాలతో వీరి వాక్యం ఏర్పరచిన బొమ్మ తన భౌతికరూపవిశేషాలతో, మానసిక స్థితితో మాత్రమే కాదు, దాని భూతభవిష్య కార్యకారణాలన్నిటితోటి, జన్మాంతర జాతకంతో సహా రూపం దాల్చి వచ్చేస్తుంది- ("బోనులో పొడుగ్గా నుంచుని, దురదృష్టం, నిస్పృహ కలిసి పెట్టిన సంతకం లాంటి మనిషి"). మనుషులూ, స్పర్శేంద్రియ గ్రాహ్యమైన వస్తువులే కాదు, రూపం లేని స్థల, సమయాలు, భావాలు కూడా ఒక నిర్దిష్టమైన వ్యక్తిత్వంతో పరిచయమై అలా నిలబడి పోతాయి పాఠకుల స్మృతిలో. మనసూ నోరూ పెట్టుకుని మనతో మాట్లాడుతుంటాయవి. ఎండ, వెన్నెల, అపరాహ్ణం, కరువు, మేజాబల్ల, కుర్చీ, చెఱువు, పార్కు, చెక్కబల్ల, దాని మీద ముసలాయన, ఇలా అన్నిటికీ ఒక ముఖం, ఒక persona (మూర్తిమత్వం) ఇచ్చి మర్యాద చేస్తుంది వీరి వచనం. మరి వీరికి దేనితో పేచీ మనిషి మూర్ఖత్వంతో, నిష్క్రియాపరత్వంతో పెద్ద పేచీ. వర్గ చైతన్యం, సామూహిక చైతన్యం, పాలకులకు, ప్రజలకు చైతన్యం అనేవి పాత నినాదాలు. చైతన్యం ఎప్పుడూ ఉంది, లేక కాదు. ప్రజల్లో అది సుప్తావస్థలో, పాలకుల్లో తామసరూపంలో ఉండటమే సమస్య. అదే వీరి కథలు మాట్లాడింది. ఖద్దరు చొక్కాల వెనక, ఖాకీ యూనిఫారంల వెనక, స్పిరిచువల్ శాలువాల వెనక ఉండిపోయిన మనిషి కొండకచో అయినా కాస్త కరగటం, స్వస్వరూప సహజమైన ఇంగితంలోకి అప్పుడప్పుడూ అయినా మేలుకోవటం అరుదయ్యేకొద్దీ వీరి కథలు పదును దేలుతుంటాయి. 'రామేశ్వరం కాకులు' కథలో 'పద్మావతి'లోని జీవుని వేదనకు ముగింపును రచించిన ఇన్‌స్పెక్టర్, ఏ రోగికి ఏ వైద్యం పనిచేస్తుందో తెలిసిన వైద్యుడు, ఆమె తోటి వారందరికీ రామేశ్వరానికి టికెట్లు కొనలేదతను. ఆమె అస్తిత్వ వేదనను వాడు చూడగలిగేలా చేసింది నిజానికి ఆమే. అతన్ని వాడి పోలీసుతనం నుంచి వొలిచి ("ఆమె చూపులు అతని ఖాకీ బట్టలను ఉల్లిపొరలా విడదీసాయి, అతని కంఠంలోని తీవ్రత వేపగాలిలో కలిసిపోయింది") మనిషిలోని కరుణను నిలబెట్టింది. ఆ కరుణే నిర్దయగా ఆమెను ఈ పనికిరాని లోకం వదిలి నడిసముద్రంలో మునగమంటుంది. అవును, ఆమెకు అప్పుడు కావలసింది అనుక్షణ ప్రాణభయాన్ని జయించగల నిర్దయే. ధైర్యమే. కాలం లాగే మనిషి చేతనకూ అవధులను ఒప్పుకోదు వీరి రచన; తుది మొదలున్న జన్మ అనే పరిమిత పరిధికి లోబడి ఉండదు మనుషుల చైతన్యం వీరి దృష్టిలో. జన్మాంతర జ్ఞానంతో యేటిలో చేప ఈదినంత సులువుగా కాలాల నీదగల జీవులు తారసపడతారు ఈ కథల్లో. 'దీపాల పల్లె బోవాలె' కథలో వృద్ధుడికి అంత్యకాలంలో వస్తూ పోతూ వున్న స్మృతి బాల్యకాలపుది కాదు, అసలు ఈ జన్మదే కాదు. కాలాన్ని, చైతన్యాన్ని తన అధీనంలో ఉంచుకోవడం తెలుసు 'కచ్ఛప సీత'కు, ఇంద్రియాలనే కాదు. లక్ష్మణుడి అరణ్యవాస కారణంగా విరహదుఃఖంలో పడిన ఊర్మిళను వెతుక్కుంటూ వచ్చి ఆమెకు అంతర్ముఖ విద్యను ఆచరణలో చూపి, ఆ సాధనలో ఆమెను నిలిపి నిష్క్రమించింది ఆధ్యాత్మగురువు 'సీత'. 'అతను' కథలో మనిషికి ఇతర మనుష్యులు కంప్యూటర్ తెర మీద pixels వంటివారు. తన జీవితం, తన తత్త్వము కూడా తనకు తెరమీది బొమ్మలు మాత్రమే. ఇతను అంతర్ముఖుడు కాడు. మానవ సహజమైన స్పందించే శక్తి లోపించిన అసంబద్ధ ప్రాణి. కామ్యూ నవలా పాత్ర 'మెర్సాల్ట్' యాంత్రిక వైఖరీయే ఇతనిది. అస్తిత్వ నిరాకరణమే ఇతని అస్తిత్వ లక్షణం.

# రాజకీయ నాయకులు తమకు తామే దేవుళ్ళుగా భావిస్తున్నారు

**- విశాఖను ప్రజలే కాపాడుకోవాలి - అదానీ గూగుల్ సెంటర్ వల్ల వచ్చేవి 500 ఉద్యోగాలే - ఐపీఎస్ విశ్రాంత అధికారి ఏ.బీ.వెంకటేశ్వరరావు**

**- "తెలుగు శక్తి" మేధోమధనం సమ్మేళనం విజయవంతం**





**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ ఆధ్వర్యంలో శనివారం హోటల్ మేఘాలయ వేదికగా నిర్వహించిన మేధోమధనం సమ్మేళనం కార్యక్రమం విజయవంతమైంది. ఈ కార్యక్రమానికి హాజరైన ముఖ్య అతిథిగా మాజీ డిజిపి ఏ.బీ.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గతంలో మహానుభావుడు ఎన్టీఆర్ ప్రజలే దేవుళ్ళు అని భావించే వారన్నారు. కానీ ప్రస్తుత రాజకీయ నాయకులు తమకు తామే దైవంగా భావించి ప్రజలను భక్తులుగా చూస్తూ వారి చేత చప్పట్లు కొట్టించుకునే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. గత ప్రభుత్వం, ప్రస్తుత ప్రస్తుత ప్రభుత్వం చేసేది ఏమీ లేదని విశాఖను మీకు మీరే పరిరక్షించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా రాబందుల వంటి అదానీ, జిందాల్ సంస్థల బారి నుంచి విశాఖ స్టీల్ ప్లాంట్, విశాఖ పోర్ట్ ట్రస్టులను కాపాడుకోవాల్సిన బాధ్యత స్థానికుల పైనే ఉందన్నారు. అదానీ గూగుల్ డేటా సెంటర్ వల్ల కేవలం 500 ఉద్యోగాలు మాత్రమే వస్తాయని కానీ విశాఖ ప్రజలపై భారం పడే అవకాశం ఉందని హెచ్చరించారు. ఉత్తరాంధ్రలో సుదీర్ఘకాలం నుంచి పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులకు పదివేల కోట్ల రూపాయలు కేటాయిస్తే పరిష్కార మార్గం లభిస్తుందన్నారు. 99 పైసలకే ఎకరా భూమిని అప్పగించడం తప్పు కాదని కానీ ఒక ఎకరాకు ఎన్ని ఉద్యోగాలు ఇస్తారో ముందుగానే హామీ తీసుకొని అప్పుడు భూములను సదరు సంస్థలకు కేటాయించాల్సిన అవసరం ఉందన్నారు. గత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నివాసం ఉండేందుకు రుషికొండ ప్యాలెస్ ను రూ.500 కోట్లతో గత ప్రభుత్వ నిర్మించిందన్నారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఖాళీగా వదిలేయడాన్ని వెంకటేశ్వరరావు తప్పు పట్టారు. కనీసం తాత్కాలికంగా అయినా కేజీహెచ్ సూపర్ స్పెషాలిటీ వార్డు కోసమో, లేదా ఏదైనా సాఫ్ట్వేర్ కంపెనీ కోసమో ఋషికొండ ప్యాలెస్ కేటాయించి ఉండాల్సిందని అభిప్రాయపడ్డారు. ఇదిలా ఉండగా ఉత్తరాంధ్రలోని ఇరిగేషన్, రైతుల సమస్యలపై అధ్యయనం చేస్తూ వివిధ వర్గాల ప్రజలతో మమేకమై సమస్యలను తెలుసుకొనే ప్రయత్నం చేస్తున్నానని పేర్కొన్నారు. రాష్ట్రంలోని రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రాంతాల్లో సమస్యలు ఒకే విధంగా ఉన్నాయని ప్రస్తావించారు. ఆంధ్ర యూనివర్సిటీకి కులాల ప్రాతిపదికన వైస్ ఛాన్సలర్లను నియమించడం సరికాదన్నారు. ప్రపంచంలో అత్యంత నైపుణ్యం కలిగిన వ్యక్తులను వెతికి తీసుకువచ్చి ఆంధ్ర విశ్వవిద్యాలయానికి వీసీగా నియమించాల్సిన అవసరం ఉందని తెలిపారు.

సంవత్సరానికి 15 శాతం ఆస్తి పన్ను పెంచడం వలన మధ్య తరగతి, సామాన్య ప్రజలు ఇబ్బంది పడతారన్నారు. ఇదిలా ఉండగా కార్మిక నేత అప్పలరాజుపై పిడి చట్టం పెట్టి అరెస్టు చేయడం అప్రజా స్వామికమన్నారు.

**ఆయనతో ఎలాంటి పరిచయాలు లేవు : బి.వి.రామ్**

కార్యక్రమానికి అనుసంధానకర్తగా వ్యవహరించిన తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ మాట్లాడుతూ.. ఐపీఎస్ విశ్రాంత అధికారి వెంకటేశ్వరరావుకు తనకు గతంలో ఎలాంటి పరిచయాలు లేవన్నారు. అయినప్పటికీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తను ఆహ్వానించడం వెంటనే అంగీకరించడం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరు కావడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం ఆయనకు జ్ఞాపక అందజేసి శాలువాతో సత్క రించారు.

**భారీగా ప్రజలు తరలివచ్చి వాళ్ళ ఆవేదన ఆయనకు వెళ్లబుచ్చారు**

ఈ కార్యక్రమంలో ఏయూ మాజీ ప్రొఫెసర్ పెంటకోట త్రినాధ రావు, ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు ఎం కృష్ణమూర్తి, ఆడారి కిషోర్ కుమార్, డాక్టర్ పప్పూర్ నికుంజ్ తదితరులు పాల్గొన్నారు.

# తృటిలో తప్పిన ప్రమాదం



**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** ఆనందపురం జాతీయ రహదారిపై శనివారం మధ్యాహ్నం కారు అదుపు తప్పి ప్రమాదానికి గురై బీభత్సం సృష్టించింది. మింది వానిపాలెం దాటి ఆనందపురం వైపు వస్తున్న కారు ఒక్కసారిగా నియంత్రణ కోల్పోయి రోడ్డు పక్కన ఉన్న డ్రైనేజీ కాలువను బలంగా ఢీకొట్టి సర్వీస్ రోడ్డులోకి దూసుకు వచ్చింది. పెందుర్తి వైపు నుంచి వేగంగా వస్తున్న ఈ కారు ఢీకొట్టడంతో పూర్తిగా ధ్వంసమైంది. అయితే కారులో ఉన్న ఇద్దరు వ్యక్తులు ఎటువంటి గాయాలు లేకుండా సురక్షితంగా బయట పడటంతో పెను ప్రమాదం తృటిలో తప్పినట్లైంది. ఈ ప్రమాదం కారణంగా సర్వీస్ రోడ్డులో కొంతసేపు ట్రాఫిక్ నిలిచి పోయింది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటన స్థలానికి చేరుకుని ట్రాఫిక్‌ను క్లియర్ చేసి వాహనాల రాకపోకలను పునరుద్ధరించారు. ఈ ఘటనతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. అధిక వేగం మరియు నిర్లక్ష్య డ్రైవింగ్ కారణంగానే ప్రమాదం జరిగి ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు.

# పూజారి వైద్యానికి మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి రూ. 5 వేలు సాయం

**- పరామర్శించిన వాసుపల్లి గణేష్ కుమార్, 32 వార్డు వైసీపీ శ్రేణులు**

**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** దక్షిణ నియోజకవర్గ ఆపద్బాంధవుడు పేదల పెన్నిధి మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ తన దాతృత్వం మరొకసారి చాటుకున్నారు. 32వ వార్డు పూతీవారి మన్యం ప్రాంతంలో ఉన్న శ్రీ విఘ్నేశ్వర స్వామి ఆలయ పూజారి దేవరాజు గౌతం మెడికల్ ఖర్చులకు 5 వేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు. ఆ వార్డు వైసిపి అధ్యక్షుడు రాజారెడ్డి ద్వారా విషయం తెలుసుకొని కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న పంతులు దేవరాజు వద్దకు దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ తన పరివారంతో నేరుగా వెల్లి పరామర్శించారు. ధైర్యం చెప్పి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కేజీహెచ్ వైద్య అధికారులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని వాసుపల్లి కోరారు. వినాయక స్వామి ఆలయంలో పౌరహిత్యం చేస్తూ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయాలవడంతో కేజీహెచ్ లో చికిత్స పొందుతు న్నారన్నారు. ఉచితంగా మెరుగైన వైద్యంతో పాటు మెడికల్ ఖర్చులకు సహాయం అందించడమే కాకుండా తాను ఉన్నా నంటూ వాసుపల్లి భరోసా కల్పించారు. ఈ సహాయమైనా తనను సంప్రదించాలని మళ్లీ సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని కోరారు. తనకోసం నేరుగా ఆస్పత్రికి వాసుపల్లి గణేష్ కుమార్ రావడం పట్ల పూజారి దేవరాజు గౌతం కృతజ్ఞతలు తెలియజేశారు.



వాసుపల్లి గణేష్ కుమార్ సేవలు తమ నియోజకవర్గంలో ఎప్పుడు చూస్తుంటానని నేడు తనకోసం ఇలా ఆసుపత్రికి వచ్చి సహాయం అందించడం పట్ల రుణపడి ఉంటానని పూజారి గౌతమ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ వైస్ ప్రెసిడెంట్ మాదిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, వార్డ్ మహిళా ప్రెసిడెంట్ కొణతాల కృష్ణవేణి, జిల్లా జనరల్ సెక్రటరీ గనగాళ్ళ రామరాజు, ఆది బాబూ, ఉమా మహేశ్వరరావు, సింహాద్రి సంతోష్, 32 వ వార్డు వైసిపి శ్రేణులు, దక్షిణ నియోజకవర్గం సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.

# రూ. 33.50 లక్షల అభివృద్ధి పనులు ప్రారంభం



**సామర్లకోట, (రాజధాని వార్తలు):** సామర్లకోట మున్సిపాలిటీలో రూ. 33.50 లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులకు పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప ప్రారంభోత్సవాలు చేశారు. మున్సిపల్ కమిషనర్ ఏ శ్రీవిద్య ఆధ్వర్యంలో మున్సిపాలిటీలోని 31వ వార్డు ఎంప్లాయిస్ కాలనీలో రూ. 20 లక్షలతో నిర్మించిన సిసి రోడ్డు పనులకు, 11వ వార్డు వీర రాఘవపురంలో 15వ ఆర్థిక నిధులు రూ 13.50 లక్షల నిధులతో నిర్మించిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను శిలాఫలకాలు ఆవిష్కరించి, కొబ్బరికాయలు కొట్టి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో పట్టణాలు, పల్లెలు పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందుతున్నాయన్నారు. ఇప్పటికే సామర్లకోట పట్టణంలో రూ. 10 కోట్లతో అభివృద్ధి పనులు పూర్తి చేశామన్నారు. రానున్న రోజుల్లో ప్రజల నుంచి వస్తున్న అర్జీలను పరిగణలోకి తీసుకుని మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టేందుకు, వార్డులోని ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారుల ద్వారా చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో తెదేపా పట్టణ అధ్యక్షులు బడుగు శ్రీకాంత్, గౌరవాధ్యక్షులు అడబాల కుమారస్వామి, రాష్ట్ర వాణిజ్య విభాగ కన్వీనర్ యార్లగడ్డ రవిచంద్ర ప్రసాద్, నాయకులు బలుసు వాసు, మహిళా పట్టణ అధ్యక్షురాలు రామలక్ష్మి, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# వక్ఫ్ బోర్డు ఆస్తుల పరిరక్షణకు కృషి

**- డైరెక్టర్ జనాబ్ హాజీ ముకర్రమ్ హుస్సేన్**



**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** వక్ఫ్ బోర్డు ఆస్తులు పరిరక్షణకు కూటమి చిత్తశుద్ధితో ఉందని రాష్ట్ర వక్ఫ్ బోర్డు డైరెక్టర్ జనాభా హాబీ ముకర్రమ్ హుస్సేన్ అన్నారు. పెద్దాపురంలోని చారిత్రాత్మక షాహీ జామియా మసీదును ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మసీదు పరిసరాలను పరిశీలించి, పెద్దాపురంలో ఉన్న వక్ఫ్ ఆస్తుల ప్రస్తుత పరిస్థితిపై ఆరా తీశారు. వక్ఫ్ ఆస్తులను కాపాడటంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత చిత్తశుద్ధితో ఉందని, ఆక్రమణలకు గురి కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని డైరెక్టర్ స్పష్టం చేశారు. షాహీ జామియా మసీదు కమిటీ అధ్యక్షులు ముక్తార్ అలీ డైరెక్టర్'ను కలిసి పలు కీలక విషయాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా ఆదాయం లేని మసీదుకు సంబంధించిన షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ అనుమతులు, వక్ఫ్ బోర్డులో పెండింగ్‌లో ఉన్న దస్త్రాల పరిష్కారం, వక్ఫ్ ఆస్తులపై తీసుకోవాల్సిన లీగల్ చర్యల గురించి వివరించారు. మసీదు కమిటీ సమర్పించిన వినతులపై జనాబ్ ముకర్రమ్ హుస్సేన్ సానుకూలంగా స్పందించారు. ఈ అంశాలన్నింటినీ రాబోయే వక్ఫ్ బోర్డు సమావేశం అజెండాలో చేర్చి, చర్చించి త్వరితగతిన తదుపరి చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మసీదు కమిటీ సభ్యులు ఆషిక్ అలీ, అబిద్ అలీ, వలి, మైనుద్దీన్, ఇర్షాద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# రిషిత లక్ష్మి నిహారికకు ఘన సన్మానం



**అల్లవరం, (రాజధాని వార్తలు):** పదవ తరగతి పరీక్షా ఫలితాలలో 600 మార్కులకు గాను 596 మార్కులతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రథమ ర్యాంక్, రాష్ట్రస్థాయిలో ద్వితీయ ర్యాంక్‌లో నిలిచిన సిరిగినీడి రిషిత లక్ష్మి నిహారికను శనివారం ఘనంగా సన్మానించారు. అల్లవరం మండలం సామంతకుర్రు ప్రభుత్వ జెడ్పి హైస్కూల్ విద్యార్థిని రిషిత లక్ష్మి నిహారికను అల్లవరం మండల పరిషత్ అధ్యక్షులు ఇళ్ళ శేషగిరిరావు, జెడ్పిటిసి సభ్యురాలు కొనుకు గౌతమి మహేష్ కలిసి దుస్సాలువా, పుష్ప గుచ్ఛలతో సత్కరించి అభినందించారు. ఎంపీపీ మాట్లాడుతూ నువ్వు సాధించిన ఈ విజయం నీ కష్టానికి పట్టుదలకు దక్కిన ప్రతిఫలమని జిల్లాలో ప్రథమ స్థానంలో నిలవడం సాధారణ విషయం కాదని నీ విజయం నీలాగే ఎంతోమంది విద్యార్థినులకు గొప్ప స్ఫూర్తిని ఇస్తుందని నీ కృషి వల్ల నీ తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, పాఠశాలకు జిల్లా వ్యాప్తంగా ఎంతో గౌరవం తెచ్చిందన్నారు. భవిష్యత్తులో ఉన్నత విద్యను అభ్యసించి ప్రతిభ చూపిస్తూ ఉన్నతమైన శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షిస్తూ ఆశీస్సులు అందించారు. పాఠశాలలో విద్యార్థులు సాధించిన ఉత్తమ ఫలితాలకు పాఠశాల ఉపాధ్యాయులను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో కర్రి శీను, చెదళ్ళ వాసు పాల్గొన్నారు.

# ప్రభాస్ స్ట్రాటజీ వెనుక అసలు ప్లాన్ ఇదేనా?



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ మరోసారి తన వర్క్ కమిట్‌మెంట్‌తో ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారారు. ప్రభాస్ తన ఫ్యాన్స్ అందరూ సంబరపడేలా, అతను మళ్లీ సెట్స్‌లోకి అడుగు పెట్టారు. మే 4 నుంచి కల్కి 2898 ఏడి షూట్ మళ్లీ తిరిగి మొదలవుతుండగా, మే 7 వరకు ఈ షార్ట్ షెడ్యూల్‌లో ప్రభాస్ పాల్గొననున్నారు. కేవలం నాలుగు రోజుల ఈ షెడ్యూల్ పూర్తవగానే, మే 10 నుంచి స్పిరిట్ షూట్‌లో జాయిన్ అవ్వనున్నారు. ఈ వేగవంతమైన మార్పులు, గ్యాప్ లేకుండా కొనసాగుతున్న షూటింగ్ షెడ్యూల్స్ ఇప్పుడు ప్రభాస్ డెడికేషన్‌పై కొత్త చర్చలకు దారి తీస్తున్నాయి. రీసెంట్ టైమ్‌లో పెద్ద స్టార్ హీరోలు సినిమా, సినిమాకీ మధ్య గ్యాప్ తీసుకోవడం సాధారణంగా మారిన తరుణంలో, ప్రభాస్ మాత్రం విభిన్న దృక్పథంతో ముందుకు సాగుతున్నారు. ఒక సినిమా పూర్తయ్యేలోపు మరో సినిమాను స్టార్ట్ చేయడం కాకుండా, ఒకేసారి రెండు భారీ ప్రాజెక్ట్‌లను బ్యాలెన్స్ చేస్తూ ముందుకు వెళ్లడం అతని స్ట్రాటజీగా కనిపిస్తోంది. ఇది కేవలం షూటింగ్ షెడ్యూల్స్‌ను ఫాలో అవ్వడమే కాదు, మార్కెట్‌లో తన ప్రెజెన్స్‌ను నిరంతరం కొనసాగించే ప్లాన్‌గా కూడా విశ్లేషకులు చూస్తున్నారు. ముఖ్యంగా పాన్ ఇండియా మార్కెట్‌లో స్టార్ విలువను నిలబెట్టుకోవాలంటే, కంటెంట్‌తో పాటు కన్సిస్టెంట్ విజిబిలిటీ కూడా కీలకమని ఈ నిర్ణయాలు సూచిస్తున్నాయి. కల్కి 2898ఏడి వంటి భారీ సై-ఫై ప్రాజెక్ట్ ఒకవైపు, స్పిరిట్ వంటి ఇంటెన్స్ కమర్షియల్ సినిమా మరోవైపు.. ఈ రెండు సినిమాలు జానర్ పరంగా పూర్తిగా భిన్నంగా ఉండటం గమనార్హం. ఒకదాంట్లో ఫ్యూచరిస్టిక్ విజన్, విజువల్ గ్రాండియర్ ఉంటే, మరోదాంట్లో మాస్, ఇంటెన్సిటీ, ఎమోషనల్ డ్రామా ఉండబోతోంది.

ఇలాంటి కాంట్రాస్ట్ ఉన్న ప్రాజెక్ట్‌లను ఒకే సారి హ్యాండిల్ చేయడం మామూలు విషయం కాదు. అయితే, ప్రభాస్ ఈ ఛాలెంజ్‌ను స్వీకరించి ముందుకు సాగడం అతని ప్రొఫెషనల్ కమిట్‌మెంట్‌ను స్పష్టంగా చూపిస్తోంది. అయితే ఈ బ్యాక్ టు బ్యాక్ షూట్స్ వెనుక ఉన్న ఫిజికల్ మరియు మెంటల్ డిమాండ్స్ కూడా తక్కువవి కావు. షార్ట్ షెడ్యూల్స్, హెవీ సీన్స్, డిఫరెంట్ క్యారెక్టర్ మూడ్స్.. ఇవన్నీ కలిపి ఒక నటుడిపై భారీ ఒత్తిడిని సృష్టిస్తాయి. అయినప్పటికీ, ప్రభాస్ ఈ ప్రెజర్‌ను మేనేజ్ చేస్తూ, తన ఫిట్‌నెస్ మరియు టైమ్ మేనేజ్‌మెంట్‌పై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. ఈ విషయంలో అతని ప్రొఫెషనలిజం, ప్లానింగ్ ను మెచ్చుకోవాల్సిందే. మొత్తానికి, ప్రభాస్ ప్రస్తుతం అనుసరిస్తున్న ఈ స్ట్రాటజీ కేవలం షూటింగ్ షెడ్యూల్స్‌కు పరిమితం కాదు. ఇదొక పెద్ద మార్కెట్ గేమ్ ప్లాన్. పాన్ ఇండియా స్థాయిలో తన స్థానాన్ని మరింత బలోపేతం చేయడానికి, నిరంతరంగా ప్రేక్షకుల ముందుకు రావాలనే లక్ష్యంతో తీసుకున్న నిర్ణయంగా ఇది కనిపిస్తోంది. ప్రభాస్ షూటింగ్ ప్లాన్స్ తెలుసుకున్న అతని ఫ్యాన్స్ డార్లింగ్ ఈజ్ బ్యాక్ అనే హ్యాష్ టాగ్ ను సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారు.

# బాహుబలి 2 (X) దురంధర్ 2 : తొమ్మిదేళ్లలో మార్కెట్ స్పీడ్ ఎలా పెరిగిందంటే?





భారతీయ చలనచిత్ర పరిశ్రమలో వసూళ్ల ప్రభంజనానికి సరికొత్త అర్థం చెప్పిన చిత్రం బాహుబలి 2. ఎస్.ఎస్. రాజమౌళి సృష్టించిన ఈ అద్భుతం ప్రపంచవ్యాప్తంగా సుమారు 1788 కోట్ల రూపాయల లైఫ్ టైమ్ వసూళ్లను సాధించి అప్పట్లో సరికొత్త రికార్డులను నెలకొల్పింది. అయితే సరిగ్గా తొమ్మిదేళ్ల తర్వాత 2026లో విడుదలైన ఆదిత్య ధర్ దర్శకత్వంలోని దురంధర్ 2: ది రివెంజ్ ఆ రికార్డులను సవాల్ చేస్తూ దూసుకుపోతోంది. బాహుబలి తన మొత్తం ప్రదర్శన కాలంలో సాధించిన ఆ 1788 కోట్ల మైలురాయిని.. దురంధర్ 2 కేవలం 46 రోజుల్లోనే అధిగమించడం ఇప్పుడు ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. శాక్ నిల్క్ లెక్కల ప్రకారం.. బాహుబలి 2 విడుదలైన 46 రోజుల్లో సుమారు 1710 కోట్ల గ్రాస్ వసూళ్లను రాబట్టింది. అదే సమయంలో రణవీర్ సింగ్ నటించిన స్పై యాక్షన్ డ్రామా దురంధర్ 2 ఏకంగా 1788 కోట్ల మార్కును దాటేసి 1790 కోట్ల దిశగా పరుగు తీస్తోంది. నిజానికి అప్పటి బాహుబలి స్పీడ్ ను ఇప్పడి దురంధర్ స్పీడ్‌తో పోల్చితే రెండు చిత్రాలూ ఇంచుమించు ఒకే వేగంతో వసూళ్లను సాధించాయని చెప్పాలి. అయితే బాహుబలి సాధించిన విజయం ఒక విప్లవం లాంటిది. ఎందుకంటే ఆ సినిమా బాషా భేదం లేకుండా సినిమాలో దమ్ముంటే ప్రేక్షకులు బ్రహ్మరథం పడతారని మొదటిసారిగా నిరూపించింది. గడిచిన తొమ్మిదేళ్లలో కాలమాన పరిస్థితులు.. ప్రేక్షకుల అభిరుచుల్లో స్పష్టమైన మార్పులు వచ్చాయి. బాహుబలి 2 విడుదలైన సమయంలో ఓటీటీ (OTT) ప్లాట్‌ఫారమ్‌ల ప్రభావం ఇంతగా లేదు. కానీ నేడు ఒక సినిమా థియేటర్లలో ఉండగానే డిజిటల్ వినోదం గట్టి పోటీనిస్తోంది. బాహుబలి సమయంల ఐపిఎల్ ప్రభావం ఉంది కానీ ఓటీటీ ప్రభావం తక్కువ. బుల్లితెరపై ఐపీఎల్, బిగ్ బాస్ వంటి వినోద కార్యక్రమాలు కొత్త పుంతలు తొక్కుతున్నా.. ఓటీటీ పోటీ ఉన్నా..దురంధర్ 2 వంటి సినిమాలకు ప్రేక్షకులు క్యూ కట్టడం గమనార్హం. మంచి కంటెంట్ ఉంటే ఇప్పటికీ ప్రజలు థియేటర్లకు తరలివస్తారని ఈ చిత్రం మరోసారి నిరూపించింది.

దురంధర్ 2 సాధించిన ఈ ఘనతలో విదేశీ మార్కెట్ వాటా కూడా కీలకమైంది. ఈ చిత్రం భారతదేశంలో 1362 కోట్ల గ్రాస్ వసూలు చేయగా.. అంతర్జాతీయంగా 426 కోట్లను కొల్లగొట్టింది. ఆమిర్ ఖాన్ దంగల్ తర్వాత అత్యధిక వసూళ్లు సాధించిన రెండో భారతీయ చిత్రంగా ఇది చరిత్ర సృష్టించింది. ఒక స్పై యాక్షన్ చిత్రం.. అది కూడా రాజమౌళి వంటి దిగ్గజ దర్శకుడి పీరియడ్ డ్రామా రికార్డులను అధిగమించడం విశేషం. బాహుబలి 2 –దురంధర్ 2 చిత్రాల మధ్య జరిగిన ఈ బాక్సాఫీస్ పోరు భారతీయ సినిమా మార్కెట్ ఎంతలా విస్తరించిందో తెలియజేస్తోంది. తొమ్మిదేళ్ల క్రితం బాహుబలి వేసిన పునాదిపైనే నేడు దురంధర్ 2 వంటి భారీ చిత్రాలు అంతర్జాతీయ స్థాయిలో మేకింగ్ ప్రమాణాలను ప్రదర్శిస్తున్నాయి. వసూళ్ల వేగంలో ఈ రెండు చిత్రాల మధ్య ఉన్న ఆ స్వల్ప తేడా... మారుతున్న సాంకేతికత ... పెరుగుతున్న సినిమా మార్కెట్ పరిధిని ప్రతిబింబిస్తోంది. దురంధర్ 2 చిత్రానికి ఆదిత్యా ధర్ దర్శకత్వం వహించగా, జియో స్టూడియోస్ – బి62 స్టూడియోస్ నిర్మించాయి. రణ్‌వీర్ సింగ్ కథానాయకుడిగా నటించాడు.

# విశ్వంభరలో త్రిష లుక్ వైరల్




మెగాస్టార్ చిరంజీవి హీరోగా నటిస్తున్న సోషియో ఫాంటసీ ఎపిక్ విశ్వంభర నుంచి వచ్చిన తాజా అప్డేట్ ఇప్పుడు ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. త్రిష కృష్ణన్ పుట్టినరోజు సందర్భంగా విడుదలైన ఆమె క్యారెక్టర్ లుక్ పోస్టర్ కేవలం విజువల్‌గా మాత్రమే కాకుండా కథపై కూడా ఆసక్తిని పెంచేలా ఉంది. ట్రెడిషనల్ లుక్‌లో డివైన్ ఔరాతో కనిపించిన త్రిష, ఈసారి కేవలం గ్లామర్ రోల్‌కే పరిమితం కావడం లేదని క్లియర్ సంకేతాలు ఇస్తోంది. ఇండస్ట్రీ వర్గాల సమాచారం ప్రకారం ఈ సినిమాలో త్రిష పోషించిన అవని క్యారెక్టర్ కథలో కీలక మలుపులు తీసుకొచ్చే కోర్ ఎలిమెంట్‌గా ఉండనుందని తెలుస్తోంది. అంటే, ఈ సినిమా నెరేషన్ మొత్తం ఈ పాత్ర చుట్టూనే తిరిగే అవకాశం ఉందని టాక్ వినిపిస్తోంది. ఇదే పాయింట్ ఇప్పుడు ఈ ప్రాజెక్ట్‌కు ప్రధాన బలంగా మారుతోంది. ఇప్పటివరకు త్రిష చేసిన పాత్రలతో పోలిస్తే అవని పాత్రలో ఎక్కువ డెప్త్, ఎమోషనల్ వెయిట్ ఉండబోతుందని సమాచారం. కేవలం స్క్రీన్ ప్రెజెన్స్ మాత్రమే కాదు, కథను ముందుకు నడిపించే డ్రైవింగ్ ఫోర్స్‌గా ఆమె పాత్ర ఉండనుండటంతో, ఇది ఆమె కెరీర్‌లో ఒక టర్నింగ్ పాయింట్ అవుతుందా అన్న చర్చ మొదలైంది. గత కొన్నేళ్లుగా సెలెక్టివ్ ప్రాజెక్ట్స్‌తో ముందుకు సాగుతున్న త్రిషకు ఈ సినిమా స్ట్రాంగ్ కంబ్యాక్‌గా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా పాన్ ఇండియా స్థాయిలో రీచ్ ఉన్న ఈ ప్రాజెక్ట్‌లో పవర్‌ఫుల్ రోల్ దక్కడం, ఆమెను మళ్లీ టాప్ లీగ్‌లో నిలబెట్టే ఛాన్స్‌గా ట్రేడ్ విశ్లేషకులు భావిస్తున్నారు. మరోవైపు, చిరంజీవి– త్రిష కాంబినేషన్ కూడా ఈ సినిమాకు మరో ముఖ్యమైన హైలైట్‌గా నిలుస్తోంది. గతంలో ఈ జంటకు మంచి ఆన్‌స్క్రీన్ కెమిస్ట్రీ ఉండగా, ఇప్పుడు సోషియో ఫాంటసీ బ్యాక్‌డ్రాప్‌లో వారి పాత్రలు ఎలా డిజైన్ చేయబడ్డాయో అన్నది ఆసక్తికరంగా మారింది.

ఒకవైపు మెగాస్టార్ భారీ ఇమేజ్, మరోవైపు కథలో కీలక పాత్రలో త్రిష.. ఈ ఇద్దరి ట్రాక్ సినిమా ఎమోషనల్ కోర్‌ను ఎలా నిర్మిస్తుందో చూడాలి. పైగా డైరెక్టర్ వశిష్ట మల్లిడి ఈ కథను విజువల్‌గా కూడా నెక్స్ట్ లెవల్‌కు తీసుకెళ్లే ప్రయత్నంలో ఉన్నారు. హాలీవుడ్ స్థాయి వీఎఫ్ఎక్స్ స్టూడియోలు పని చేస్తున్న ఈ ప్రాజెక్ట్, విజువల్‌గా కూడా విజువల్ వండర్‌గా నిలిచే అవకాశాలున్నాయని టాక్. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ దశలో వేగంగా కొనసాగుతోంది. భారీ బడ్జెట్‌తో యువీ క్రియేషన్స్ నిర్మిస్తున్న ఈ ప్రాజెక్ట్, టాలీవుడ్‌లో నెవర్ బిఫోర్ రేంజ్‌ను ప్రేక్షకులకు అందించాలనే టార్గెట్‌తో రూపొందుతోంది. మేకర్స్ ఇప్పుడు పర్ఫెక్ట్ రిలీజ్ డేట్‌ను ఫైనలైజ్ చేసే పనిలో ఉన్నారు. మరోవైపు, త్రిష లుక్ సోషల్ మీడియాలో ఇప్పటికే వైరల్ అవుతూ, ఫ్యాన్స్ నుంచి పాజిటివ్ రెస్పాన్స్‌ను అందుకుంటోంది.

# పెద్దితో హిస్టరీ క్రియేట్ చేయాలని ప్లాన్




పాన్ ఇండియా స్టార్ రామ్ చరణ్ హీరోగా, దర్శకుడు బుచ్చిబాబు సాన తెరకెక్కిస్తున్న భారీ ప్రాజెక్ట్ పెద్ది ప్రస్తుతం ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. బాలీవుడ్ స్టార్ జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ సినిమా, కేవలం కాస్టింగ్ వల్లే కాదు, రిలీజ్ స్ట్రాటజీ కారణంగా కూడా ప్రత్యేక దృష్టిని ఆకర్షిస్తోంది.

ముఖ్యంగా జియో స్టూడియోస్ ఈ సినిమాను నార్త్ మార్కెట్‌లో గ్రాండ్‌గా రిలీజ్ చేయడానికి రూపొందిస్తున్న ప్లాన్ ఇప్పుడు ట్రేడ్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. సౌత్ మార్కెట్‌లో ఇప్పటికే బలమైన స్థానం సంపాదించుకున్న రామ్‌చరణ్, ఇప్పుడు నార్త్ ఇండియాలో తన మార్కెట్‌ను మరింత విస్తరించాలనే టార్గెట్‌తో ముందుకెళ్తున్నట్లు తెలుస్తోంది. ఈ స్ట్రాటజీలో అత్యంత ఆసక్తికర అంశం నార్త్ ఇండియాలో ప్రీమియర్ షోలు ప్లాన్ చేయడమే. సాధారణంగా ప్రీమియర్స్ అనేవి తెలుగు రాష్ట్రాల్లోనే ఎక్కువగా కనిపించే ట్రెండ్. కానీ పెద్ది కోసం ఈ సౌత్ స్టైల్ రిలీజ్ కల్చర్‌ను నార్త్ మార్కెట్‌లోకి తీసుకెళ్లే ప్రయత్నం జరుగుతుండటం విశేషం. ఇండస్ట్రీ వర్గాల సమాచారం ప్రకారం, రిలీజ్‌కు ముందు రాత్రే మల్టీప్లెక్సుల్లో పెద్దికి సంబంధించిన స్పెషల్ ప్రీమియర్స్ ఏర్పాటు చేయాలని ప్లాన్ చేస్తున్నారట. ఇది కేవలం కలెక్షన్స్ పెంచడానికి మాత్రమే కాదు, ఫ్యాన్స్ హైప్‌ను పీక్స్‌కి తీసుకెళ్లే స్ట్రాటజీగా కూడా భావిస్తున్నారు. సోషల్ మీడియాలో ముందే పాజిటివ్ టాక్ వస్తే, అదే డే 1 ఓపెనింగ్స్‌పై భారీ ప్రభావం చూపు తుందనే అంచనాలున్నాయి. ఇదే సమయంలో, థియేటర్ కౌంట్ విషయంలో కూడా పెద్ది భారీ టార్గెట్‌ను పెట్టుకుంది. హైయెస్ట్ నెంబర్ ఆఫ్ స్క్రీన్స్‌లో పెద్ది సినిమాను రిలీజ్ చేయాలని జియో స్టూడియోస్ ప్లాన్ చేస్తోందని టాక్. భారీ స్థాయిలో స్క్రీన్ కౌంట్ పెరిగితే, మొదటి రోజు కలెక్షన్స్‌పై నేరుగా ప్రభావం ఉంటుందని ట్రేడ్ విశ్లేషకులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలోరామ్ చరణ్ గత సినిమాల ఓపెనింగ్స్‌ను మించి, డే1 రికార్డ్స్ సెట్ చేసే అవకాశముందనే ఇండస్ట్రీ బజ్ వినిపిస్తోంది. అదేవిధంగా, ఈ సినిమా టాలీవుడ్ వర్సెస్ బాలీవుడ్ బాక్సాఫీస్ పోటీలో మరో కీలక ఘట్టంగా మారే అవకాశముంది.

# మహిళా సాధికారతపై అవగాహన కార్యక్రమం : సీ.ఐ ఎస్.సన్యాసినాయుడు





**గజపతినగరం, (రాజధాని వార్తలు):** స్థానిక గజపతినగరం వెలుగు కార్యాలయంలో గజపతినగరం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్. సన్యాసినాయుడు ఆధ్వర్యంలో మహిళా సాధికారతపై శనివారం నాడు అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సి.ఐ సన్యాసి నాయుడు మాట్లాడుతూ చిన్నపిల్లలు, మహిళల పైన అఘాయిత్యాలు నివారణకు పోలీస్ యంత్రాంగం చర్యలు చేపడుతుందని అన్నారు. అదేవిధంగా మహిళలు ప్రభుత్వం తమకు కల్పించిన హక్కుల పట్ల అవగాహన పెంపొందించుకోవాలని సి.ఐ సన్యాసినాయుడు సూచనలు చేశారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పట్ల ఆయన అవగాహన కల్పించారు. ప్రతి మహిళ తమ మొబైల్‌లో శక్తి యాప్, శక్తి వాట్సాప్ నెంబర్‌లను ఇన్స్టాల్ చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గజపతినగరం ఎస్సై కే.కిరణ్ కుమార్ నాయుడు, ఐసిడిఎస్ సిడిపిఓ ఎం.రాజేశ్వరి, అంగన్వాడీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# నీట్ పరీక్షకు గంట ముందే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలి : జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి



**విజయనగరం, (రాజధాని వార్తలు):** జిల్లాలో మే 3వ తేదీన నిర్వహించనున్న నీట్-యుజి 2026 ప్రవేశ పరీక్షకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి తెలిపారు. శనివారం పరీక్షా ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించిన ఆయన, జిల్లాలోని 6 పరీక్షా కేంద్రాల్లో మధ్యాహ్నం 2.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు పరీక్ష జరుగుతుందని, మొత్తం 1,824 మంది విద్యార్థులు హాజరవుతున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పరీక్షా నిబంధనల దృష్ట్యా అభ్యర్థులు ఎటువంటి ఇబ్బందులకు గురికాకుండా ఉండాలంటే, పరీక్ష ప్రారంభ సమయానికి కనీసం ఒక గంట ముందే, అంటే మధ్యాహ్నం 1.00 గంటకల్లా పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని స్పష్టం చేశారు. నిర్ణీత సమయం దాటిన తర్వాత కేంద్రంలోనికి అనుమతించరని ఆయన స్పష్టం చేశారు. అభ్యర్థుల సౌకర్యార్థం కలెక్టరేట్‌లో ప్రత్యేక కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశామని, సందేహాలు ఉన్నవారు 08922-236947 నెంబరుకు ఉదయం 10.00 నుండి సాయంత్రం 5.00 గంటల మధ్య సంప్రదించవచ్చని సూచించారు. విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్ష రాసేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన ఆదేశించారు.

# మావుడి చరణ్ నాయుడు పుట్టినరోజు వేడుకలలో పాల్గొన్న రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి రాజన్న దొర



**మక్కువ, (రాజధాని వార్తలు):** మక్కువ మండల వైసీపీ అధ్యక్షులు మావుడి.రంగు నాయుడు తనయుడు మావుడి చరణ్ నాయుడు 26వ పుట్టినరోజు వేడుకలను స్థానిక వైసీపీ క్యాంప్ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. పుట్టినరోజు వేడుకలో సాలూరు నియోజకవర్గ వైసీపీ ఇన్చార్జ్, రాష్ట్ర మాజీ ఉపముఖ్యమంత్రి పీడిక.రాజన్న దొర పాల్గొని చరణ్ నాయుడుకు శుభాకాంక్షలు తెలియజేశారు. వైసీపీ అభిమానులు, సన్నిహితుల నడుమ చరణ్ నాయుడు కేక్ కట్ చేశారు. వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు సంబరాలను నిర్వహించారు. వైసీపీ నాయకులు చరణ్ నాయుడుకు అధిక సంఖ్యలో శుభాకాంక్షలు తెలియజేసి, నిండు నూరేళ్లు వర్ధిల్లాలంటూ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వైసీపి నాయకులు దండి శ్రీనివాసరావు, కోట్ల నారాయణరావు, కొల్లి సత్యం, తేలు శ్రీరామ్, బురిడి చిన్నారావు, చోడవరపు లక్ష్మణరావు, పొన్నాడ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బాలికోన్నత పాఠశాల విద్యార్థినులతో విజయోత్సవ ర్యాలీ







**గజపతినగరం, (రాజధాని వార్తలు):** కొద్ది రోజుల క్రితం విడుదలైన పదో తరగతి పరీక్షా ఫలితాల్లో 500 పైబడి మార్కులు సాధించిన 14 మంది విద్యార్థినీలతో గజపతినగరం ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు శనివారం పాఠశాల ప్రాంగణం నుంచి బయలుదేరి మామిడిబంధ కాలనీ మీదుగా పురిటిపెంట ఎస్సీ కాలనీ వరకు, అక్కడ నుంచి మెంటాడ రోడ్డు మీదగా జాతీయ రహదారి వరకు విజయోత్సవ ర్యాలీ చేపట్టారు. ప్రభుత్వ బడులలోనే మీ పిల్లలను చేర్పించండి. ప్రభుత్వం బడులను మరింత బలోపేతం చేయండి అనే నినాదంతో ర్యాలీ చేపట్టారు. ర్యాలీ ఆధ్యంతం ప్రభుత్వ బడుల ముద్దు ప్రైవేటు బడులు వద్దు అనే నినాదాలు చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సి.హెచ్ రమేష్ కుమార్, ఉపాధ్యాయ సిబ్బంది, వ్యాయామ ఉపాధ్యాయులు టి.శ్రీనివాసరావు, పాఠశాల విద్యార్థినిలు పాల్గొన్నారు.

# ఆంధ్ర విశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవం సందర్భంగా విశాఖ సంస్కృతి మాసపత్రిక 'శతాబ్ది అక్షరి' పేరిట రూపొందించిన ప్రత్యేక సంచికను ఆవిష్కరించిన సీతం కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణరావు








**విజయనగరం, (రాజధాని వార్తలు):** ఆంధ్ర విశ్వవిద్యాలయం వందసంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా విశాఖ సంస్కృతి తెలుగు మాస పత్రిక ఆధ్వర్యంలో "శతాబ్ది అక్షరి "అనే ప్రత్యేక సంచికను సీతం కళాశాలలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశి భూషణరావు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆంధ్ర విశ్వవిద్యాలయంలో చదువుకొని సీతం కళాశాలలో పనిచేస్తున్న అధ్యాపకులు తమ జ్ఞాపకాలు నెమరు వేసుకున్నారు మరియు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విశాఖ సంస్కృతి మాసపత్రిక సంపాదకులు శిరేల సన్యాసిరావు పాల్గొన్నారు అతను మాట్లాడుతూ తన జీవితంలో సంపాదకీయం చేసిన అత్యుత్తమ పుస్తకంగా అభివర్ణించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి. రామమూర్తి ఆంధ్ర విద్యాలయంతో తనకున్న అనుబంధాన్ని వ్యక్తం చేశారు. అలాగే ఇతర అధ్యాపకులు ఆంధ్ర విశ్వవిద్యాలయంతో తమ జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి







**దుమ్ముగూడెం, (రాజధాని వార్తలు):** రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం నియోజకవర్గంలోని దుమ్ముగూడెం మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు నిర్వహించారు. గ్రామీణ మరియు గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి ఫలాలు ప్రతి కుటుంబానికి చేరేలా రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని ఈ సందర్భంగా మంత్రి స్పష్టం చేశారు. ముందుగా దుమ్ముగూడెం మండలం బండిరేవు గ్రామంలో 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల భవన నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ, గిరిజన ప్రాంతాల విద్యార్థులకు నాణ్యమైన, సమగ్ర విద్యను అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తున్నదన్నారు. యంగ్ ఇండియా పథకం కింద నిర్మించనున్న ఈ రెసిడెన్షియల్ పాఠశాల ద్వారా విద్యార్థులకు విద్యతో పాటు వసతి, పోషకాహారం, క్రీడలు, నైపుణ్యాభివృద్ధి వంటి అన్ని సౌకర్యాలు ఒకే ప్రాంగణంలో అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ఆధునిక తరగతి గదులు, సైన్స్ మరియు కంప్యూటర్ ల్యాబ్‌లు, గ్రంథాలయం, క్రీడా మైదానాలు, హాస్టల్ వసతులతో ఈ విద్యాసంస్థ నిర్మించబడుతుందని పేర్కొన్నారు. ఈ పాఠశాల నిర్మాణం పూర్తయిన అనంతరం స్థానికంగా వెనుకబడిన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుబాటులోకి వచ్చి వారి భవిష్యత్తుకు బలమైన పునాది ఏర్పడుతుందని తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉత్తమ ఫలితాలు : రంగినేని చెంచయ్య నాయుడు



**శ్రీకాళహస్తి టౌన్, (రాజధాని వార్తలు):** ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నట్లు శ్రీకాళహస్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడు, జిల్లా గ్రంథా లయ సంస్థ చైర్మన్ రెడ్డి వారి గురవారెడ్డి, జిల్లా విద్యాశాఖ అధి కారి కెవిఎన్ కుమార్‌లు సంయుక్తంగా అన్నారు. 36 మండలాలు 36 రోజులు - బడి పిలుస్తోంది ఇంటింటికీ ప్రచార రథం ఎన్రోల్మెంట్ డ్రైవ్ 8వ రోజు శనివారం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నుంచి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ బడుల్లో అనుభవం, అర్హత కలిగిన ఉపాధ్యాయులు బోధన అందించడంతో పదో తరగతి ఫలితాల్లో విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులను సాధిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఉచిత విద్యా బోధనతో పాటు పాఠ్యపుస్తకాలు సమ దుస్తులు, స్కూల్ బ్యాగ్, షూ, సాక్స్, నోట్ పుస్తకాలు, డిక్షనరీ, పౌష్టికాహారంతో కూడిన మధ్యాహ్న భోజనం, తల్లికి వందనం, ఐఎఫ్ పి ప్యానెల్స్ ద్వారా డిజిటల్ విద్యాబోధన అం దిస్తున్నట్లు తెలిపారు. మానసిక ఒత్తిడి లేకుండా ఆహ్లాదకరమైన వాతావరణంలో బోధన అందాలంటే తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని కోరారు. మండుటెండను సైతం లెక్క చేయకుండా ర్యాలీని పట్టణం లోని నాలుగు మాడ వీధులతో పాటు అల్లిమడుగు, చిన్న మిట్టకం డ్రిగ, వేడం, అబ్బా బట్లపల్లి, రామలింగాపురం, తొండమనాడు, ఎగువ వీధి, అక్కుర్తి, మంగళపురి, ముచ్చివోలు, వేలవేడు, వాంపల్లి తదితర గ్రామాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు వెంకట సుబ్బారెడ్డి, సమగ్ర శిక్ష సెక్టోరియల్ అధికారులు చంద్రశేఖర్ నాయుడు, చంద్రశేఖర్ రెడ్డి, పుష్ప, మండల విద్యాశాఖ అధికా రులు భువనేశ్వరి, బాలయ్య, ప్రధానోపాధ్యాయులు తీగల వెంకటయ్య, సుచరిత, జ్ఞానప్ప, రూపేష్, కృష్ణయ్య, ప్రగతి సంస్థ కోఆర్డినేటర్ చంద్రశేఖర్, సి ఆర్ ఎం టిలు ముని మోహన్, గాంధీ, కృష్ణయ్య, ప్రదీప్, సునీత, స్వప్న, శాంతి, లలిత, ఐఈ ఆర్టీలు, విద్యార్థులు, తల్లిదండ్రులు, నాయకులు ప్రతాప్ రెడ్డి, బాబురెడ్డి, మురళి, హరి, రామచంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

# విశాఖలో కదం తొక్కిన జర్నలిస్టులు

## - చిత్తూరు జిల్లాలో జర్నలిస్టుహత్య ఆందోళనకరం - దాడులను నియంత్రించేందుకు కమిటీలు ఏర్పాటు చేయండి - వర్కింగ్ జర్నలిస్టుల శాంతియుత ప్రదర్శన - జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ళ విద్యాధరికి వినతి పత్రం







**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** చిత్తూరు జిల్లాలో జర్నలిస్టు జగన్మోహన్ రెడ్డి హత్య తీవ్ర ఆందోళన కలిగించే అంశం అని జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి ఎన్ఏజే ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు విశాఖ జిల్లా అధ్యక్షులు పి.నారాయణలు పేర్కొన్నారు. శనివారం ఏపీ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ ఏపీ బ్రాడ్ కాస్ట్ స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్ల సభ్యులు సంయుక్తంగా విశాఖ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద శాంతియుత ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ జర్నలిస్టులపై హత్య రాజకీయాలను మానుకోవాలని డిమాండ్ చేశారు. పాత్రికేయులు మీడియా ప్రచురించే వార్తలపై అభ్యంతరాలు ఉంటే వారు న్యాయస్థానాన్ని ఆశ్రయించవచ్చునని యాజమాన్యాలకు ఫిర్యాదు చేయవచ్చునని అలా కాకుండా హత్యలకు తెగబడటం దుర్మార్గమన్నారు. ఒక జర్నలిస్టును అంత అమానవీయంగా కిరాతకులు హత్య చేయడంతో రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారన్నారు. ఇటీవల సాలూరులో ఇద్దరు మీడియా ప్రతినిధులపై దాడులు కూడా సరికాదన్నారు. రాష్ట్రంలో జర్నలిస్టులపై దాడులు నియంత్రణకు ప్రభుత్వం తక్షణమే అటాక్స్ కమిటీలు పునరుద్ధరించాలని కోరారు. ఈ కమిటీలు ఏర్పాటు వల్ల జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఎప్పటికప్పుడు దాడులకు పాల్పడ్డ వారిపై చర్యలు తీసుకోవడానికి వెసులుబాటు కలుగుతుందన్నారు. సమాజాభివృద్ధి కోసం పాటు పడుతున్న జర్నలిస్టులపై హత్యలు దాడులు సరికాదన్నారు. కూటమి ప్రభుత్వం హత్యలు దాడులకు పాల్పడ్డ వారిపై కఠిన చర్యలు చేపట్టాలని వీరు డిమాండ్ చేశారు. అలాగే జర్నలిస్టుల సమస్యలు పరిష్కారానికి మరింతగా కృషి చేయాలి అన్నారు. కొన్ని సమస్యలు పరిష్కరించినప్పటికీ సొంత ఇంటి కల సాకారం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాన్నిదేనన్నారు. అలాగే ప్రమాద బీమా పాలసీ పునరుద్ధరణ జర్నలిస్టులకు పెన్షన్లు అందించే కార్యక్రమాలు కూడా చేపడితే చాలావరకు వారి కుటుంబాలకు భరోసా కలుగుతుంది అన్నారు.

**ప్రభుత్వానికి నివేదిస్తా జెసి విద్యాధరి**

శాంతియుత ప్రదర్శన అనంతరం జర్నలిస్టులు జిల్లా జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ళ విద్యాధరికి రెండు వినతి పత్రాలు అందజేశారు. హత్యలు దాడులు చేసే వారిపై కఠిన చర్యలు చేపట్టాలని తక్షణమే అటాక్స్ కమిటీలు పునరుద్ధరించాలని వినతి పత్రంలో కోరడం జరిగింది అయితే జేసీ విద్యాధరి జర్నలిస్టుల వినతిపత్రాలపై సానుకూలంగా స్పందించినట్లు గంట్ల శ్రీనుబాబు చెప్పారు. ప్రత్యేక ఫైల్ రూపొందించి జిల్లా కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి వినతి పత్రాలు పంపించినట్లు జెసి చెప్పడం జరిగిందన్నారు. అలాగే జర్నలిస్టుల పెండింగ్ సమస్యలు అందులో పొందు పరిచామన్నారు.

ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు బి.శివప్రసాద్, కృష్ణ మూర్తి నాయుడు, కిషోర్, కర్రా సీతా రామ్, బ్రాడ్ కాస్ట్ విశాఖ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఇరోతి. ఈశ్వరరావు, కింతాడ. మదన్, స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ విశాఖ జిల్లా అధ్యక్షులు జగన్మోహన్ కోశాధికారి కె.వి.శర్మ, బొబ్బర ప్రసాద్, రాజశేఖర్ సీనియర్ పాత్రికేయులు ఆర్.ఎరుకు నాయుడుతో పాటు పెద్ద ఎత్తున జర్నలిస్టులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల పిల్లలకు విద్యా ప్రోత్సాహకాలు

## - పదిలో వారి ప్రతిభ ప్రశంసనీయం - ప్రతిభను ప్రోత్సహించడమే లక్ష్యం - విద్యతోనే అపార ఉపాధి అవకాశాలు : జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల





**విశాఖ: అక్కయ్యపాలెం, (రాజధాని వార్తలు):** సమాజంలో ఉన్నత విద్యతో అపారమైన ఉపాధి అవకాశాలు లభిస్తు న్నాయని అనేక మంది యువత కోరుకున్న రంగాల్లో మంచి అవకాశాలు అందిపుచ్చుకుంటున్నారని జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి ఆంధ్ర ప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టులు ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు డాక్ యార్డ్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు అన్నారు. శనివారం ఇక్కడ అక్కయ్యపాలెం జంక్షన్ వద్ద తన కార్యాలయంలో పదో తరగతిలో ప్రతిభ చూపిన పలువురు జర్నలిస్టుల పిల్లలకు గంట్ల శ్రీనుబాబు చేతుల మీదుగా విద్యా ప్రోత్సహకాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ఎంతో మంది పిల్లలు అసాధారణ ప్రతిభ కనబరిచారన్నారు. పదో తరగతి మార్కులు ప్రామాణికంగా తీసుకుని భవిష్యత్తులో మరింత ఉన్నతంగా రాణించాలని ఆయన ఆకాంక్షించారు. ప్రస్తుతం అన్ని రంగాల్లో కూడా విద్యార్థులు అద్భుతంగా రాణిస్తున్నారని తద్వారా మెరుగైన ఫలితాలు సాధిస్తున్నారని విదేశాల్లో సైతం భారతీయ విద్యార్థులు నూతన పరిశోధనలకు కేంద్ర బిందువుగా మారారన్నారు. గురువులు తల్లిదండ్రులు మార్గదర్శకత్వంలో ముందుకు సాగడంతో పాటు విద్య ద్వారా అంది వచ్చిన అవకాశాలను వినియోగించుకోవాలన్నారు. మార్కులతో సంబంధం లేకుండా నచ్చిన కోర్సుల్లో చేరి మంచి విద్యాభ్యాసం సాగిస్తే ఇక వారు కోరుకున్నట్లే ఉపాధి పొందవచ్చునన్నారు. అప్పుడు తల్లిదండ్రులకు పిల్లలు బాసటగా నిలుస్తారన్నారు. ప్రస్తుతం ఎంతోమంది జర్నలిస్టుల పిల్లలు విదేశాల్లో సైతం అద్భుతంగా రాణిస్తున్నారని అందువల్లే ఏటా విద్యాప్రోత్సాహాలతో పలువురిని సత్కరించడం జరుగుతుందన్నారు. అద్భుత ఫలితాలు సాధిస్తున్న పిల్లల ప్రతిభను ప్రోత్సహించడం వల్ల వారిలో మరింత నూతన ఉత్సాహం వెల్లి విరుస్తుందన్నారు.

గత ఏడాది సుమారు 132 మందికి విద్యాప్రోత్సాహకాలు అందించామని అలాగే ఆ తర్వాత దశలవారీగా ఎప్పటికప్పుడు విద్యకు సంబంధించి తన పరిధి మేరకు పలువురు జర్నలిస్టుల పిల్లలకు ఆర్థికంగా సహాయం అందిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం 9 మంది పిల్లలకు ఈ ప్రోత్సాహకాలు అందించడం జరిగిందని జూన్‌లో వంద మందికి పైగా పిల్లలకు ఉపకార వేతనాలు పంపిణీ చేస్తామన్నారు. తొలుత ప్రతిభ చూపిన పలు వురు జర్నలిస్టుల పిల్లలను గంట్ల శ్రీనుబాబు సత్కరించి మిఠా యిలు తినిపించి విద్యా ప్రోత్సాహకాలు అందించారు. పదో తరగతిలో అత్యున్నత మార్కులు సాధించి విద్యా ప్రోత్సాహకాలు స్వీకరించిన వారిలో సుప్రియ, యోగిత బిందు, జి.గౌతమి, పిల్లా అక్షయ, రేష్మ, చంద్రికలతోపాటు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# లారీని ఓవర్ టేక్ చేస్తూ ప్రమాదానికి గురైన బైక్ యువకుడు దుర్మరణం

**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** ఆనందపురం జాతీయ రహదారిపై శనివారం మధ్యాహ్నం ఘోర రహదారి ప్రమాదం సంభవించి ఒక వ్యక్తి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయిన దారుణ ఘటన చోటు చేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం వేగంగా ప్రయాణిస్తున్న లారీకి ద్విచక్ర వాహనం ఢీకొనడంతో ఈ విషాద ఘటన ఏర్పడింది. మృతుడిని డి.ఈశ్వరరావు (35)గా గుర్తించారు. ఆయన విజయనగరం జిల్లా గుర్ల మండలం పల్లిగంట్రేడు గ్రామానికి చెందినవాడు. ప్రమాద సమయంలో ఆయన ఏపీ 40 డీజే 2530 నంబర్ గల ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్నట్లు సమాచారం. మిందివానిపాలెం సమీపంలో ఈ ప్రమాదం సంభవించినట్లు తెలిసింది. ఢీకొన్న ప్రభావం తీవ్రంగా ఉండటంతో ఈశ్వరరావు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనతో పరిసర ప్రాంతాల్లో తీవ్ర కలకలం రేగి స్థానికులు భయాందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు.



అధిక వేగం, నిర్లక్ష్యపూరిత వాహన నిర్వహణ ఈ ప్రమాదానికి ప్రధాన కారణాలై ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సమీప ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి ఆనంద పురం దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# కిడ్నీ భాధితునికి రూ. 10 వేలు పింఛను అందజేత



**సామర్లకోట, (రాజధాని వార్తలు):** కిడ్నీ సమస్యతో బాధ పడుతున్న బాధితులను ఆదుకునే కార్యక్రమం భాగంగా కూటమి ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ద్వారా డయాలిసిస్ చికిత్స నిమిత్తం రూ.10 వేలు పెన్షన్ అందజేసారు. రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్, సామర్లకోట పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బడుగు శ్రీకాంత్ సామర్లకోట 28వ వార్డుకు చెందిన మేకా రామకృష్ణకు మే నెలకి సంబంధించి నూతనంగా మంజూరైన ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెనుమర్తి సత్తిబాబు, సానిపల్లి చిన్న సత్తిబాబు, సానిపల్లి త్రిమూర్తులు, బాబురావు, మాజీ కౌన్సిలర్ కురుకూరి సోమేశ్వరరావు, వార్డు ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఐదేళ్లు నిండిన ప్రతి బిడ్డను బడిలో చేర్పించాలి : జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్

**అమలాపురం, (రాజధాని వార్తలు):** ఐదేళ్లు నిండిన ప్రతి బిడ్డను బడిలో చేర్పించడమే లక్ష్యంగా బడి పిలుస్తోంది కార్యక్రమాన్ని ఉధృతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ జిల్లా విద్యాశాఖను ఆదేశించారు. పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి కోన శశిధర్ బడి పిలుస్తోంది ఎన్రోల్మెంట్ డ్రైవ్, పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక కార్యాచరణపై శనివారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి జిల్లా కలెక్టర్లకు దిశా నిర్దేశం చేశారు. కోనసీమ జిల్లాలో విద్యా వ్యవస్థను బలోపేతం చేసే దిశగా విద్యాశాఖ అధికారులకు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ పలు సూచనలు ఆదేశాలు జారీ చేశారు. పదో తరగతి పబ్లిక్ పరీక్షా ఫలితాలు పదో తరగతి ఫెయిల్ అయిన విద్యార్థులకు నాలుగో తేదీ నుండి రెమిడీ యల్ తరగతుల నిర్వహణ చేపట్టాలన్నారు. బడి పిలుస్తోంది కార్యక్రమం పదో తరగతి ఉత్తీర్ణత శాతం పెంపుదల అంశాల పట్ల గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది, వాలంటీర్లు, ఉపాధ్యాయులు సమన్వయంతో క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించాలన్నారు. బడి బయట ఉన్న పిల్లలను గుర్తించి వారిని వయస్సు ప్రాతిపదికన సంబంధిత తరగతుల్లో చేర్పించాలన్నారు. పదో తరగతి విద్యార్థులకు రెమిడియల్ క్లాసులు ఇటీవల విడుదలైన పదో తరగతి ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించలేకపోయిన విద్యార్థుల కోసం మే 4వ తేదీ నుండి ప్రత్యేక రెమిడియల్ క్లాసులు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. సప్లిమెంటరీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఆయా సబ్జెక్టుల్లో ప్రత్యేక శిక్షణ ఇవ్వాలన్నారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం నింపేలా ఉపాధ్యాయులు ప్రణాళికాబద్ధంగా బోధన చేయాలన్నారు. పదో తరగతి పబ్లిక్ పరీక్షలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రోత్సహించేందుకు జిల్లా స్థాయిలో సన్మాన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివి ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రాధాన్యతనిస్తూ వారిని రోల్ మోడల్స్‌గా గుర్తించాలన్నారు.

విద్యా ప్రమాణాలు పెంచడంలో జిల్లా విద్యాశాఖ అధికారుల పాత్ర అత్యంత కీలకమన్నారు. జూన్ నెలలో పాఠశాలలు పునః ప్రారంభమయ్యే నాటికి అడ్మిషన్ల ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. అదేవిధంగా ఫెయిల్ అయిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి వారు సప్లిమెంటరీలో విజయం సాధించేలా చూడాలన్నారు. రాష్ట్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా 95.85 ఉత్తీర్ణత శాతంతో రెండో స్థానంలో నిలవడం అందరికీ గర్వకారణమన్నారు. భవిష్యత్తులో జిల్లాను పదో తరగతి పబ్లిక్ పరీక్షలలో మొదటి స్థానానికి తీసుకొచ్చేందుకు సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ అధికారులకు పిలుపునిచ్చారు.

# విద్యా వ్యవస్థ బలోపేతానికి అధిక ప్రాధాన్యతనిస్తున్న కూటమి ప్రభుత్వం

## - సామంతకుర్రు పాఠశాల ప్రహరి గోడను ప్రారంభించిన ఎమ్మెల్యే ఆనందరావు





**అల్లవరం, (రాజధాని వార్తలు):** విద్యా వ్యవస్థ బలోపేతానికి, పాఠశాలలలో మౌలిక సదుపాయాల కల్పనకు కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని అమలాపురం ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనందరావు అన్నారు. అల్లవరం మండలం సామంతకుర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చుట్టూ నూతనంగా నిర్మించిన ప్రహరీ గోడను శనివారం ఆయన ప్రారంభించారు. విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రహరీ గోడను నిర్మించడం జరిగిందని పాఠశాల అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్గదర్శకత్వంలో నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలను ఆదర్శవంతంగా తీర్చి దిద్దుతామని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ విద్యా రంగం నూతన ఉత్తేజంతో ముందుకు సాగుతోందన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పాఠశాలల్లో మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా మంత్రి లోకేష్ ప్రణాళికలు రూపొందిస్తున్నారన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో కూడిన విద్యను అందించాలని సాంకేతిక పరిజ్ఞానాన్ని వారికి అందుబాటులోకి తీసుకు రావాలని లోకేష్ నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. విద్యాశాఖ మంత్రిగా లోకేష్ తీసుకుంటున్న నిర్ణయాలు అటు పార్టీ కేడర్‌లో ఇటు విద్యా వ్యవస్థలో సరికొత్త ఉత్సాహాన్ని నింపుతున్నాయన్నారు. ప్రతి పేద విద్యార్థికి ఉన్నత చదువులు అందాలన్న ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు ఆశయాలను నిజం చేసే దిశగా లోకేష్ అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు.

రానున్న రోజుల్లో ఏపీ విద్యా రంగాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలపడమే వారి ప్రధాన లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, అముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ సత్తిబాబు రాజు, బొర్రా ఈశ్వరరావు, కాకిలేటి సూరిబాబు, జనసేన నాయకులు హరి, ముత్యాల బాబీ తదితరులు పాల్గొన్నారు.

# RAJADHANI CLASSIFIEDS Ad. Call
9440662699, rajadhanivartalu.com

## EDUCATIONAL

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు, 0863-2119726
- యస్ ఆర్ ఐ అకాడమీ అఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ నీరుకొండ, 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు, 0863-2370444
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur 0866 668 8999
- అరవింద స్కూల్ పేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి 08645-246878
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam, 0891-287 4605
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

## HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యం.ఎ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం, డా. రహీమ్ బాషా 87902 27564
- శాస్త్రి బామ్ ఆయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri 99667 87654

## MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్: 1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పాస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

## REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి 9440662699
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి, 994860855

## NGO's

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞానసందం, ఐనవోలు చర్చ్ 8790878542
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada 79897 88645
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ టి.రమేష్, మంగళగిరి 0863-999999

## RESTAURENTS

- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306
- Hotel Ilapuram, Vijayawada 0866-2575251
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point Tadepalli, 6300096288
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688999
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220, 9989229799
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922
- Hotel Park Residency Vijayawada-81216 69996

## COMPANIES

- ఈ-కామర్స్ కన్సల్టింగ్ నవీన్, 9008640610
- Insurence needs for NRI's Call 6305479394
- Hareesh Video Shooting 9666643567
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎక్ట్రానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్స్ 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి ప్రాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- Rain Tree Park, Nambur, ijmprop.com
- Echo Friendly Bags, Hyderabad-92461 69069
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- AICA Events, 9133133688
- శ్రీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి, 9959308664
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పోట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్, మంగళగిరి 08645-234002
- డిజిటల్ ఎక్సపోనెంట్స్, కిషోర్ digitalexponents.in 7793903754
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి గుంటూరు జిల్లా, 08645-244266
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239, 8143444459
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada, 866 691 9999
- For Classifieds ad, Call 9440662699
- Rajadhani Real Estate Plots,Amaravati, AP Buy / Sell 9440662699

RAJADHANIVARTALU.COM
9440662699


# వైఎస్ఆర్సీపీ సభ్యత కార్డుల వెరిఫికేషన్ పక్కాగా చేయాలి

## - వైసీపీ సమన్వయ కర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి





**వేంకటగిరి, (రాజధాని వార్తలు):** వైఎస్ఆర్సీపీ సభ్యత నమోదు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు సభ్యత కార్డుల వెరిఫికేషన్ను పక్కాగా చేపట్టాలని పార్టీ వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి సూచించారు. శనివారం వైయస్సార్సీపి వెంకటగిరి నియోజకవర్గ నాయకులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి నిజమైన కార్యకర్తల గుర్తింపు అత్యంత ముఖ్యమని ఆయన తెలిపారు. సభ్యుల వివరాలు, మొబైల్ నంబర్లు, ఫోటోలు పూర్తిగా పరిశీలించి వెరిఫికేషన్ పక్కాగా పూర్తి చేయాలని తెలిపారు. గ్రామ/వార్డు స్థాయిలో అవగాహన కలిగిన నాయకులు కార్యకర్తలకు ఈ ప్రక్రియపై దిశా నిర్దేశం చేయాలని సూచించారు. పార్టీ సభ్యత్వం కోరే ఎంతమంది కార్యకర్తలకైన స్థానం ఉంటుందని తెలిపారు. క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం వైఎస్ఆర్సీపి శ్రేణుల లక్ష్యంగా పనిచేయాలన్నారు.

**ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై అప్రమత్తంగా ఉండాలి**


వైఎస్ఆర్సీపి శ్రేణులకు నేదురుమల్లి దిశా నిర్దేశం చేసారు. త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా జరగనున్న ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని వైఎస్ఆర్సీపి వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్కుమార్ రెడ్డి పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి అర్హుడైన ఓటరు జాబితాలో ఉండేలా చూసే బాధ్యత తోపాటు అనర్హులను జాబితా నుంచి తొలగించే విధంగా చర్యలు తీసుకోవాల్సిన ఆవశ్యకత పార్టీ కార్యకర్తలపై ఉందని తెలిపారు.

గ్రామాలు, పట్టణాల వారీగా ఓటర్ల జాబితాను పరిశీలించి, అర్హులైన వారి పేర్లు చేర్చడం, తప్పుగా తొలగించిన పేర్లను పునరుద్ధరించడం, డూప్లికేట్ లేదా తప్పుడు నమోదులను గుర్తించడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టా లని సూచించారు. ముఖ్యంగా వలస వెళ్లినవారు, కొత్తగా 18 ఏళ్లు పూర్తి చేసుకున్న యువత, మహిళలు ఓటర్ల జాబితాలో తప్పకుండా నమోదు కావాలన్నారు. ఎన్నికల కమిషన్ ఏకపక్షంగా వ్యవహరించే అవకాశం లేదని, వారు సూచించిన మార్గదర్శకాలను కచ్చితంగా పాటిస్తూ ఓటర్ల చేర్పుకు అవసరమైన పత్రాలను అందజేయాల్సిన బాధ్యత పూర్తిస్థాయి కార్యకర్తలపై ఉంటుందన్నారు. ఏవైనా అక్రమాలు లేదా అనుమానాస్పద మార్పులు గమనించిన వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని, అవసరమైతే చట్టపరమైన చర్యలు కూడా తీసుకోవాలని స్పష్టం చేశారు. పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేసి ఓటర్ల జాబితా సవరణను విజయవంతం చేయాలని సమన్వయకర్త కోరారు.

**రాష్ట్రంలో డీజిల్ కొరత కృత్రిమమే**

రాష్ట్రంలో ఏర్పడిన డీజిల్ కొరత పూర్తిగా కృత్రిమమైందేనని వైఎస్ఆర్సీపి సమన్వయకర్త నేదురుమల్లి రామ్కుమార్ రెడ్డి పేర్కొన్నారు. కొందరు అక్రమ దళాలు ఉద్దేశపూర్వకంగా నిల్వలు చేసి, మార్కెట్లో కొరత సృష్టిస్తూ అధిక లాభాలు పొందేందుకు ప్రయత్నించిన కారణంగానే రాష్ట్రంతో పాటు తెలంగాణలోని హైదరాబాద్ నగరంలో ఈ పరిస్థితి వచ్చిందని తెలిపారు. డీజిల్ కృత్రిమ కొరత కారణంగా రైతులు, రవాణా రంగం, సాధారణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ముఖ్యంగా వ్యవసాయ పనుల సమయంలో ఇంధన కొరత రావడం రైతులకు భారీ నష్టాలను కలిగిస్తుందని అన్నారు. దీనిని కేంద్ర ప్రభుత్వం పరిశీలించి తగు చర్యలు చేపడుతుందని పేర్కొన్నారు. ఇలాంటి చర్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి నిల్వదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, బ్లాక్ మార్కెట్ను అరికట్టాలని డిమాండ్ చేశారు. సరఫరాను సమర్థంగా నిర్వహించి డీజిల్ అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం స్థాయి వైసీపీ నేతలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ సీఆర్డీఏ కార్యాలయంలో "గ్రీవెన్స్ డే" నిర్వహణ



**అమరావతి, (రాజధాని వార్తలు):** రాజధాని అమరావతిలో రైతులు, రైతు కూలీల సమస్యల పరిష్కారం కోసం రాయపూడిలోని APCRDA ప్రధాన కార్యాలయంలో సోమవారం "గ్రీవెన్స్ డే" నిర్వహించారు. రిటర్నబుల్ ప్లాట్ల రీ ఎలాట్మెంట్, ల్యాండ్ పూలింగ్ తదితర సమస్యల గురించి పలువురు రాజధాని ప్రాంతవాసులు తమ అర్జీలను కమిషనర్ వి.విజయరామరాజు IAS, అడిషనల్ కమిషనర్ ఏ.భార్గవతేజ IAS, కొల్లాబత్తుల కార్తీక్ IAS లకు అందజేశారు. అర్జీదారులు అందజేసిన సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని తెలియజేశారు. రైతులు, స్థానికుల సౌకర్యార్థం సిఆర్డిఏ ప్రధాన కార్యాలయంలో సిటిజన్ గ్రీవెన్స్ సెంటర్ (సీజీసీ) వద్ద ప్రతి రోజూ పనివేళలలో సిఆర్డిఏ సిబ్బంది అర్జీలు స్వీకరిస్తారని..ఈ సదుపాయాన్ని వినియోగించుకోవచ్చున్నారు. అలాగే ప్రతి సోమవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు రాయపూడిలో APCRDA ప్రధాన కార్యాలయంలో "గ్రీవెన్స్ డే" జరుగుతుందన్నారు. నేడు నిర్వహించిన గ్రీవెన్స్ డేలో 53 ఫిర్యాదులు వచ్చాయన్నారు. గ్రీవెన్స్ డేలో డిప్యూటీ కలెక్టర్ & APCRDA గ్రీవెన్స్ రిడ్రెస్సల్ మేనేజ్మెంట్ నోడల్ అధికారి పి.జయశ్రీ, సర్వే విభాగ డిప్యూటీ డైరెక్టర్ జి.పాండురంగ రామకృష్ణన్, అడిషనల్ డైరెక్టర్ (లీగల్) ఎం.వెంకటేశ్వరరావు, డైరెక్టర్– ల్యాండ్స్ (క్యాపిటల్ సిటీ) ఎన్.వసంతరాయుడు, ప్లానింగ్ విభాగ డైరెక్టర్ బి. సురేష్ కుమార్, డెవలప్మెంట్ ప్రమోషన్ విభాగ డైరెక్టర్ వి.సునీత, హెచ్ఆర్ విభాగ డైరెక్టర్ బి.మల్లిఖార్జున రెడ్డి, ఎస్టేట్స్ విభాగ జాయింట్ డైరెక్టర్ జుబిన్ రాయ్, కమ్యూనికేషన్స్ జాయింట్ డైరెక్టర్ జి.రామరాజు, ఐటి విభాగ అడిషనల్ డైరెక్టర్ కుశ్వంత్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు కె.ఎస్.భాగ్యరేఖ, పి. పద్మావతి, బి.సాయి శ్రీనివాస నాయక్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఎన్డీయే ఆధిక్యం.. ఏపీలో బీజేపీ నేతల సంబరాలు



**విజయవాడ, (రాజధాని వార్తలు):** దేశ వ్యాప్తంగా ఐదు రాష్ట్రాల ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ కొనసాగుతోంది. పశ్చిమబెంగాల్, అస్సాంలో ఎన్డీఏ అభ్యర్థులు ఆధిక్యంలో దూసుకెళ్తున్నారు. దీంతో ఏపీ బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆ పార్టీ శ్రేణులు స్వీట్స్ పంచి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ.. ఈ ఎన్నికల్లో చారిత్రక ఫలితాలు వచ్చాయన్నారు. అస్సాంలో మళ్లీ బీజేపీ అధికారంలోకి వస్తుందని వెల్లడించారు. వెస్ట్ బెంగాల్లో ప్రజలు స్పష్టమైన తీర్పును ఇచ్చారని తెలిపారు. ఆటవిక పాలనకు చెక్ పెట్టి బెంగాల్ ప్రజలు తీర్పునిచ్చారని అన్నారు. తమిళనాడులో రెండో స్థానంలో ఎన్డీయే కూటమి ఉందని.. కేరళలో కూడా స్పష్టమైన ఓట్ షేర్ బీజేపీకి వచ్చిందని మంత్రి తెలిపారు. జాతీయ స్థాయిలో ఎన్నికలు జరిగిన ప్రతిసారి కమ్యూనిస్టు, కాంగ్రెస్ పార్టీలు బీజేపీని ఓడించాలని చేతులు కలిపాయని విమర్శించారు. కేరళంలో మాత్రం కమ్యూనిస్టులు, కాంగ్రెస్ పార్టీలు వేరుగా పోటీ చేస్తున్నాయన్నారు. 'సబ్ కా సాథ్.. సబ్ కా వికాస్.. సబ్ కా ప్రయాస్' పేరుతో బీజేపీ అడుగులు వేస్తోందన్నారు. పశ్చిమ, తూర్పు, దక్షిణాది, ఈశాన్య రాష్ట్రాల్లో బీజేపీకి ప్రజలు పట్టం కడుతున్నారని తెలిపారు. 12 ఏళ్లుగా జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు.. బీజేపీ గెలుపుకు దోహదం చేస్తున్నాయని వెల్లడించారు. వెస్ట్ బెంగాల్లో డిటెక్ట్, డిలీట్, డిపోర్ట్ దిశగా బీజేపీ అడుగులు వేసిందని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు.

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/S Vastitude Media Pvt.Ltd; Printed at Jagathi Publications Ltd., Sakshi Press, Survey No. 766/2 Ankireddy Palem Village, Guntur Rural, Dist. Guntur-522005, AP; Published at 6-45/1, Thullur Mandal, Guntur Dt,AP-522237; RNI NO: APTEL/2019/77985, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founding Editor: Pattan Hussain Khan